


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 17-09-2025 | సంపుటి - 27 | సంచిక - 125 | రూ : 4 | పేజీలు: 8




2లో

## రూ. 10 కోట్లకు బండి సంజయ్‌పై

## కేటీఆర్ పరువు నష్టం దావా

### నాలాల కబ్జా వల్ల వరద సమయంలో

# ప్రమాదాలు జరుగుతున్నాయి

- భారీ వర్షం నేపథ్యంలో అఫ్జల్ సాగర్‌లో ఇద్దరు గల్లంతు
- నాలాల కబ్జాల వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్న హైడ్రా కమిషనర్
- అఫ్జల్ సాగర్ వద్ద కొన్ని ఇళ్ల తొలగింపుకు నిర్ణయం తీసుకున్నామన్న రంగనాథ్



2లో



### వీధి దీపాలపై

# పక్కాగా లెక్క...

- ప్రతి లైటూ వెలగాలి...
- అవసరమైన టెండర్లు పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పురపాలక సంఘాల్లో వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఎల్ఈడీ లైట్లను బిగించి, వాటి నిర్వహణ బాధ్యతలను గ్రామాల్లో పంచాయతీలకు అప్పగించాలని సూచించారు. సంబంధిత డాష్ బోర్డులను మండలస్థాయిలో ఎంపీడీవోలకు, జిల్లాస్థాయిలో అదనపు కలెక్టర్లకు అప్పగించి పర్యవేక్షించాలన్నారు. రాష్ట్రంలో వీధిదీపాల పనితీరుపై సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిగ్రేటెడ్ కమాండ్ తరువాయి 2లోన

### కృత్రిమ మేధపై

## కేంద్రం కీలక వైఖరి..

### నిర్మల సీతారామన్ స్పష్టత



2లో



## పనితీరు బాగుంటేనే కొనసాగింపు..

# కలెక్టర్లకు సీఎం స్ట్రాంగ్ మెసేజ్

- కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవాలు గ్రహించాలని కలెక్టర్లకు సీఎం సూచన
- సమర్థంగా పనిచేసే అధికారులకు పూర్తి మద్దతు ఉంటుందని భరోసా
- పనితీరులో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తప్పవని స్పష్టం చేసిన సీఎం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ వృద్ధి సాధించడమే లక్ష్యమన్న చంద్రబాబు
- స్వర్ణాంధ్ర విజన్ 2047 పత్రమే అధికారులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి
- సూపర్ సిక్స్ పథకాల విజయవంతం, సంక్షేమం-అభివృద్ధిపై సమీక్ష

2లో

### తిరుమల శ్రీవారికి విద్యుత్ వాహనం అందజేసిన

## టివోల్ట్ కంపెనీ



2లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

## కవిత కొత్త వ్యూహం.. బరిలో మాజీ ఎమ్మెల్యే?

- మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌కు ఉపఎన్నిక
- రేసులోకి కవిత.. సొంత అభ్యర్థిని నిలబెట్టే యోచన
- జాగృతి తరఫున విష్ణువర్ధన్ రెడ్డి పోటీ చేసే అవకాశం
- విష్ణుతో కవిత భేటీ.. అరగంటకు పైగా మంతనాలు
- దసరా వేడుకలకే ఆహ్వానించానన్న విష్ణు.. రాజకీయ భేటీ కాదని వెల్లడి
- బతుకమ్మ పండుగనాడు కొత్త పార్టీ ప్రకటనపై ఊహాగానాలు



2లో



### గూగుల్ 'నానో బనానా' ఏఐ టూల్ పై

2లో

## వీసీ సజ్జనార్ హెచ్చరిక!

- వైరల్ అవుతున్న 'నానో బనానా' ఏఐ ట్రెండ్
- వ్యక్తిగత ఫోటోల మార్ఫింగ్‌తో భద్రతకు ముప్పు అని హెచ్చరిక
- ఏఐ వాటర్‌మార్కులు నమ్మశక్యంగా లేవంటున్న టెక్ నిపుణులు
- నకిలీ యాప్‌ల ద్వారా డేటా చోరీ, ఆర్థిక మోసాల ప్రమాదం
- ఆన్‌లైన్‌లో వ్యక్తిగత ఫోటోలు పెట్టొద్దని పోలీసు అధికారి సూచన

# ఇందిరమ్మ ఇళ్లకు బిల్లుల కష్టాలు

- ఇందిరమ్మ ఇళ్లకు బిల్లుల కష్టాలు
- 10రోజులుగా ఫొటోలు అప్ లోడ్ చేయని వైనం
- 20 వార్డులకు ఏడుగురే వార్డ్ ఆఫీసర్లు
- వైరా మున్సిపాలిటీలో విచిత్ర పరిస్థితి
- త్వరగా బిల్లులు మంజూరు చేయాలని లబ్ధిదారుల వేడుకోలు

2లో



# ఇందిరమ్మ ఇళ్లకు బిల్లుల కష్టాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 :** దేవుడు కరుణించినా పూజారి కనికరించని చందంగా ఉంది వైరా మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిస్థితి. మున్సిపాలిటీలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు బేస్మెంట్ లెవల్లో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసినప్పటికీ లాగిన్ లో ఫొటోలు అప్లోడ్ చేసే నాథుడు లేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. 10 రోజులుగా లాగిన్ లో ఫొటోలు అప్లోడ్ చేయకపోవడంతో బిల్లులు రాక లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను నిలిపివేశారు. వైరా మున్సిపాలిటీలో ఉన్న 20 వార్డుల్లో సుమారు 400 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే వైరా పట్టణంతో పాటు మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో సుమారు 100 మంది లబ్ధిదారులు బేస్మెంట్ లెవల్లో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ముందుగా ఖాళీ స్థలంలో ముగ్గు పోసి జియో టాగింగ్ తో ఫొటో తీయాల్సి ఉంటుంది. బేస్మెంట్ లెవెల్ లో నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రభుత్వ లాగిన్ లో వార్డ్ ఆఫీసర్ ఫొటో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత గృహ నిర్మాణ శాఖ ఏఈ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టారో లేదో చూసి మరో ఫొటో తీసుకోవాల్సి ఉంటుంది. ఇలా నాలుగు దశల్లో ఫొటోలు తీసుకోవాల్సి ఉంటుంది. బేస్మెంట్ లెవల్ నిర్మాణం పూర్తి చేసిన తర్వాత లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ నిర్మాణం చేపట్టిన తర్వాత మరో లక్ష రూపాయలు, స్లాబ్ పోసిన తర్వాత రెండు లక్షల రూపాయలు, పూర్తిస్థాయిలో ఇంటి నిర్మాణం చేపట్టిన తర్వాత లక్ష రూపాయల నగదును ప్రభుత్వం అందజేస్తుంది. వైరా మున్సిపాలిటీలో ఉన్న 20 వార్డ్ ఆఫీసర్లలో 13 మంది రెవెన్యూ గ్రామ పాలన అధికారులుగా ఇక్కడి నుంచి పలు ప్రాంతాలకు బదిలీ అయ్యారు. దీంతో మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లాగిన్ లో ఫొటోలు తీసేవారు కరువయ్యారు. ఈ విషయమై ఇప్పటికే మున్సిపాలిటీ కమిషనర్ కు పలువురు లబ్ధిదారులు రాజకీయ నాయకుల ద్వారా సమస్యను వివరించారు. అయినప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల ఫొటోలను తీసేందుకు మున్సిపాలిటీ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయలేకపోయారు. దీంతో వైరా మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆరంభ శూరత్వంగా మారిందనే విమర్శలు వినవస్తున్నాయి. ప్రభుత్వం ప్రతి సోమవారం లాగిన్ లో అప్లోడ్ అయిన ఫొటోల ఆధారంగా లబ్ధిదారులకు విధిగా నగదును ఖాతాల్లోకి జమ చేస్తుంది. మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్లు లేకపోవడంతో గత రెండు సోమవారాలల్లో లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చే నగదు అందటం లేదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వైరా మున్సిపాలిటీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ఫొటోలను వెంటనే లాగిన్ లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# నాలాల కబ్జా వల్ల వరద సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 :** భాగ్యనగరంలో నాలాల ఆక్రమణల కారణంగా వరదలు సంభవించి ప్రమాదాలు జరుగుతున్నాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం రాత్రి అఫ్జల్ సాగర్‌లో ఇద్దరు వ్యక్తులు గల్లంతైనట్లు ఆయన వెల్లడించారు. నాలాల ఆక్రమణల వల్లే ఇటువంటి దుర్ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాల కారణంగా అఫ్జల్ సాగర్ ప్రాంతంలో కొన్ని ఇళ్లను తొలగించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. నిన్న ముగ్గురు గల్లంతవ్వగా, అందులో ఇద్దరు మరణించినట్లు ఆయన పేర్కొన్నారు. నగరంలోని సమస్యల పరిష్కారానికి హైడ్రా సంస్థ నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

**స్పందించిన కలెక్టర్**

అఫ్జల్ సాగర్ డ్రైనేజీలో ఇద్దరు గల్లంతైన ఘటనకు సంబంధించి, బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల నష్టపరిహారాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన ప్రకటించారు. పాత ఇళ్లలో నివసించేవారు జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. కొన్ని నాలాలపై నిర్మాణాలు ఉన్నాయని, వాటి వల్ల అందరికీ ప్రమాదమని ఆమె హెచ్చరించారు. అఫ్జల్ సాగర్ పరిధిలో నివసిస్తున్న అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

# కృత్రిమ మేధపై కేంద్రం కీలక వైఖరి.. నిర్మల సీతారామన్ స్పష్టత

* **వేగంగా విస్తరిస్తున్న కృత్రిమ మేధ**
* **సాంకేతికతతో పాటే నియంత్రణ పరుగెత్తాలన్న నిర్మలా సీతారామన్**
* **ఆవిష్కరణలను అడ్డుకోని రీతిలో నిబంధనలు ఉండాలని స్పష్టీకరణ**
* **ఏఐలో భారత్ నాయకత్వ పాత్ర పోషించడమే లక్ష్యమన్న కేంద్ర మంత్రి**
* **ఉద్యోగాలపై ఏఐ ప్రభావాన్ని జాగ్రత్తగా అంచనా వేయాలని సూచన**
* **నీతి ఆయోగ్ నివేదిక విడుదల కార్యక్రమంలో మంత్రి కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 :** కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ AI) సాంకేతికత ఒక స్ప్రింటర్ వలె వేగంగా పరుగెడుతోందని, దానికి అనుగుణంగా నియంత్రణ వ్యవస్థ కూడా అంతే వేగంతో కదలాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూనే నైతిక విలువలను విస్మరించకుండా బాధ్యతాయుతమైన వినియోగాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. సోమవారం ఢిల్లీలో నీతి ఆయోగ్ రూపొందించిన "వికసిత భారత్ కోసం ఏఐ: ఆర్థిక వృద్ధికి అవకాశాలు" అనే నివేదికను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కృత్రిమ మేధ నిరంతరం అభివృద్ధి చెందుతున్న సాంకేతికత అని, దాని విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సాంకేతికతను పూర్తిగా తుడిచిపెట్టేలా నియంత్రణ ఉండకూడదు. బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించేందుకే మాకు నిబంధనలు అవసరం" అని ఆమె వివరించారు.ఏఐ రంగంలో ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా వెళ్లడమే కాకుండా ఈ సాంకేతికత వినియోగంలో భారత్ నాయకత్వ పాత్ర పోషించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ దిశగా నాస్కామ్ వంటి భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం చర్చిస్తోందని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో ప్రకటించిన విధంగా విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, పట్టణ మౌలిక సదుపాయాల వంటి రంగాల్లో ప్రత్యేక ఏఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తుచేశారు. మెరుగైన నగరాలు, జీవన ప్రమాణాల కోసం ఏఐ పరిష్కారాలను అందించాలని ఆమె ఆకాంక్షించారు. అదే సమయంలో ఏఐ వల్ల ఎదురయ్యే సవాళ్ల పట్ల కూడా మంత్రి హెచ్చరించారు. ముఖ్యంగా ఉద్యోగాలపై దాని ప్రభావాన్ని జాగ్రత్తగా గమనించాలని, దేశ జనాభా ప్రయోజనానికి ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవాలని అన్నారు. వివిధ ఏఐ అప్లికేషన్లను పరీక్షించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఒక ప్రత్యేక శాండ్‌బాక్స్‌ను అభివృద్ధి చేస్తోందని ఆమె వెల్లడించారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని, అయితే ఆ ప్రయాణం బాధ్యతాయుతంగా సాగాలని ఆమె పునరుద్ఘాటించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక: కవిత కొత్త వ్యూహం.. బరిలో మాజీ ఎమ్మెల్యే?



**హైదరాబాద్, సెప్టెంబర్ 15 :** తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురైన మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ ఎన్నికపై పూర్తిస్థాయిలో దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తన సత్తా చాటేందుకు ఈ ఉపఎన్నికను వేదికగా మలుచుకోవాలని భావిస్తున్న ఆమె, తెలంగాణ జాగృతి తరపున సొంత అభ్యర్థిని బరిలోకి దించేందుకు సిద్ధమవుతున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్ రెడ్డి సోమవారం కవితతో భేటీ కావడం ఈ ఊహాగానాలకు మరింత బలాన్నిచ్చింది. దాదాపు అరగంటకు పైగా సాగిన ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ సహా పలు కీలక రాజకీయ అంశాలపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. జాగృతి నుంచి విష్ణువర్ధన్ రెడ్డిని బరిలోకి దించే విషయం దాదాపు ఖరారైందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే, ఈ భేటీ అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఇది కేవలం మర్యాదపూర్వక భేటీ మాత్రమేనని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో జరిగే దసరా వేడుకలకు కవితను ఆహ్వానించడానికే తాను కలిశానని, దీనికి రాజకీయాలు ఆపాదించవద్దని ఆయన కోరారు. మరోవైపు, బీఆర్ఎస్ నుంచి బహిష్కరణకు గురైన తర్వాత తనకంటూ ప్రత్యేక రాజకీయ వేదికను ఏర్పాటు చేసుకునే పనిలో కవిత నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఈ ఏడాది బతుకమ్మ పండుగ సందర్భంగా ఆమె తన కొత్త పార్టీ పేరును ప్రకటించే అవకాశాలు ఉన్నాయని కూడా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే తన రాజకీయ భవిష్యత్తుకు తొలి అడుగుగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ఆమె ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌కు ఉపఎన్నిక అనివార్యమైంది. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుండటంతో ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి.

# పనితీరు బాగుంటేనే కొనసాగింపు.. కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్



**అమరావతి, సెప్టెంబర్ 15 :** "కార్యాలయాల్లో కూర్చుని కాగితాలు చూస్తే అంతా సవ్యంగానే కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయి వాస్తవాలు వేరుగా ఉంటాయి. అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గ్రహించాలి," అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలంటే క్షేత్రస్థాయి అనుభవమే కీలకమని ఆయన నొక్కి చెప్పారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సోమవారం ప్రారంభమైన రెండు రోజుల కలెక్టర్ల సదస్సు తొలి రోజు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా నియమితులైన కలెక్టర్లకు రాష్ట్ర ప్రజలు, మంత్రివర్గం తరపున శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాలనలో ప్రధాని, ముఖ్యమంత్రి తర్వాత జిల్లా స్థాయిలో కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులని చంద్రబాబు అభివర్ణించారు. "ఒక జిల్లా రూపురేఖలను మార్చే ప్రధాన బాధ్యత కలెక్టర్లదే. ప్రభుత్వం రూపొందించిన విధానాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాల్సింది మీరే. అందుకే సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతోనే సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు నియామకాలు చేపట్టాం. ఎమ్మెల్యేల ఎంపిక, మంత్రివర్గ కూర్పులో ఎలాంటి నిశిత పరిశీలన చేశామో, అదే తరహాలో సమర్థులైన వారిని కలెక్టర్లుగా నియమించాం. మీరంతా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలి," అని ఆయన ఆకాంక్షించారు.

* **పనితీరే కొలమానం.. విఫలమైతే చర్యలు తప్పవు**

అధికారులకు తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇస్తూనే, పనితీరు విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "పనితీరు చక్కగా ఉన్న అధికారులను నేను ఎప్పుడూ మార్చలేదు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు రిజర్వ్ బ్యాంక్ వంటి ఉన్నత సంస్థలకు వెళ్లారు. మీకు నా పూర్తి మద్దతు ఉంటుంది. కానీ, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడను. ప్రభుత్వం అందించే ప్రతి సేవలోనూ ప్రజల సంతృప్తే మనకు కొలమానం కావాలి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి," అని ఆయన హెచ్చరించారు. ఈ కలెక్టర్ల సదస్సు రాష్ట్ర పాలనలో ఒక కొత్త ఒరవడిని సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు.

* **'సూపర్ సిక్స్'తో సంక్షేమంలో నూతన అధ్యాయం**

ఎన్డీఏ కూటమిపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. "సంపద సృష్టించి, ఆదాయం పెంచి, ఆ ఫలాలను సంక్షేమం ద్వారా ప్రజలకు పంచుతామని చెప్పాం. ఆ మాటను ప్రజలు విశ్వసించే మాకు 94 శాతం స్ట్రైక్ రేట్ తో అఖండ విజయాన్ని అందించారు. చెప్పినట్టుగానే సూపర్ సిక్స్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నాం" అని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమమైన పెన్షన్ల పథకం ద్వారా 64 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తున్నామని, 'తల్లికి వందనం'తో ప్రతి విద్యార్థికీ ఆర్థిక చేయూత అందిస్తున్నామని వివరించారు. 'స్త్రీశక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని విమర్శించిన వారికి దాని విజయమే సమాధానం చెప్పిందన్నారు. ఈ పథకం వల్ల ఆర్టీసీలో ఆక్యుపెన్సీ 90 శాతానికి పెరిగిందని, ఇందుకు కృషి చేసిన ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. దీపం2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, అన్నదాత సుఖీభవ కింద తొలి విడతగా రూ.7 వేలు అందించామని, అక్టోబర్ 1న ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు అందజేస్తామని ప్రకటించారు.

* **డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్**

"డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్ సాధించాలన్నదే మా లక్ష్యం," అని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి 15 శాతం వృద్ధి రేటు సాధించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు, 2029 నాటికి జీఎస్‌డీపీని రూ.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ.4.67 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. కేంద్రం రూపొందించిన 'వికసిత్ భారత్ 2047'కు అనుగుణంగా రాష్ట్రం 'స్వర్ణాంధ్ర విజన్ 2047'ను రూపొందించిందని, ఈ విజన్ డాక్యుమెంటే అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# వీధి దీపాలపై పక్కాగా లెక్క

హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పురపాలక సంఘాల్లో వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఎల్ఈడీ లైట్లను బిగించి, వాటి నిర్వహణ బాధ్యతలను గ్రామాల్లో పంచాయతీలకు అప్పగించాలని సూచించారు. సంబంధిత డాష్ బోర్డులను మండలస్థాయిలో ఎంపీడీవోలకు, జిల్లాస్థాయిలో అదనపు కలెక్టర్లకు అప్పగించి పర్యవేక్షించాలన్నారు. రాష్ట్రంలో వీధిదీపాల పనితీరుపై సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో నిర్వహించారు. మున్సిపల్, పంచాయతీరాజ్, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ''ఇప్పుడున్న వీధిదీపాలను సమర్థంగా వినియోగించుకోవాలి. అవన్నీ రాత్రిపూట పక్కాగా పనిచేయడంతోపాటు పగటిపూట వెలగకుండా చూసి తద్వారా విద్యుత్ వృథాను అరికట్టాలి. అవసరమైన చోట కొత్తవి బిగించండి. పోల్ సర్వే చేపట్టి... అసలెన్ని దీపాలు అందుబాటులో ఉన్నాయి... కొత్తగా ఎన్ని అవసరం పడతాయో పక్కాగా లెక్కలు వేయండి. లైట్ల పనితీరును ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. ఇందుకోసం కృత్రిమమేధను వినియోగించుకోండి. హైదరాబాద్ ఐఐటీలాంటి సంస్థలతో థర్డ్‌పార్టీ ఆడిటింగ్ చేయిస్తుండాలి'' అని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో 16.16 లక్షల ఎల్ఈడీ వీధిదీపాలు ఉన్నాయని, వీటిలో వరంగల్, నల్గొండ, జనగామ, నారాయణపేట జిల్లాల్లో వీధిదీపాల కాంట్రాక్టు ఏజెన్సీల ఆధ్వర్యంలో ఉన్నాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలోని అన్ని ఎల్ఈడీ లైట్లను హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు. ''జీహెచ్ఎంసీ పరిధిలో 5.50 లక్షల ఎల్ఈడీ లైట్లు ఉన్నారు. ఓఆర్ఆర్ పరిధిలోని కోర్ అర్బన్ సిటీలో ఇంకా 7.50 లక్షల దీపాలు అవసరం అవుతాయి. గతంలో ఉన్న ఏజెన్సీల కాంట్రాక్టు ముగియడంతో ఇప్పుడు చాలాచోట్ల దీపాలు వెలగడంలేదు. నిర్వహణ కూడా సరిగ్గాలేదు'' అని అధికారులు వెల్లడించారు. కొత్తగా ఎల్ఈడీ లైట్ల బిగింపు, ఏడేళ్ల వరకు వాటి నిర్వహణ బాధ్యతను పేరొందిన కంపెనీలకు అప్పగించేలా టెండర్లను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో వీధిదీపాల విద్యుత్తు బిల్లుల కోసం ప్రతినెలా రూ.8 కోట్లు చెల్లిస్తున్నామని, దీన్ని ఆదా చేసేందుకు సౌర విద్యుత్తు వినియోగించే అంశాన్ని పరిశీలించాలన్నారు. అన్ని మున్సిపాల్టీల్లోనూ ఎల్ఈడీ లైట్లను బిగించేందుకు కూడా టెండర్లు ఆహ్వానించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, కార్యదర్శి మాణిక్‌రాజ్, పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్, ఆ శాఖ కమిషనర్ సృజన, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ కార్యదర్శి ఇలంబర్తి, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల శ్రీవారికి విద్యుత్ వాహనం అందజేసిన టివోల్ట్ కంపెనీ

తిరుమల, సెప్టెంబర్ 15 : బెంగుళూరుకు చెందిన టివోల్ట్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తిరుమల శ్రీవారికి విద్యుత్ వాహనాన్ని విరాళంగా అందజేసింది. సోమవారం మొంట్రా ఎలక్ట్రిక్ ఏవియేటర్ వాహనాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులకు కంపెనీ ప్రతినిధులు అందజేశారు. రూ.15,94,962 విలువైన ఈ వాహనానికి సోమవారం శ్రీవారి ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు వాహనం తాళాలను శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు శ్రీ భాను ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతీ పల్లెను ప్రగతివైపు పరుగులు పెట్టిద్దాం – ఎమ్మెల్యే కూనంనేని

* **రూ.4.29 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ప్రజలకు కావాల్సిన రహదారులు, విద్యుత్, వైద్యం వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ప్రతి పల్లెను ప్రగతివైపు పరుగులు పెట్టిస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం, కారుకొండ, లోతువాగు, ప్రశాంతి నగర్, శేషగిరినగర్, తెలగారమవరం పంచాయతీల పరిధిలో రూ.4.29 కోట్ల ఎస్‌సి పి, ఎన్‌ఆర్‌ఈజిఎస్ పథకాల నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ భవనాలు, కల్వర్టుల నిర్మాణ పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేసి, పూర్తయిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. రహదారుల సౌకర్యం మెరుగుపడితేనే గ్రామాలు సమగ్రాభివృద్ధి సాధిస్తాయని అన్నారు. ప్రతి గ్రామం, పంచాయతీ కేంద్రాలలో హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ సేవా కేంద్రాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయడానికి కృషి జరుగుతోందని వివరించారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్నానని, అభివృద్ధి నిధులు రాబట్టే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నానని అన్నారు. పనులు నాణ్యత ప్రమాణాలతో జరిగి పదికాలాల పాటు ప్రజలకు ఉపయోగపడేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, నునవత్ గోవిందు, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, తూము చౌదరి, వీరబాబు, హన్మంతరావు, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్, కాంగ్రెస్ పూనెం శ్రీనివాస్, అధికారులు అంకుబాబు, శిరీష, శ్రీనివాసరావు, రామకృష్ణ, రఘురామయ్య, వెంకటస్వామి, అమ్మ సాంబయ్య, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బావ్ సింగ్ నాయక్ పుట్టినరోజు వేడుకలు



ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: తెలంగాణ ఉద్యమ కెరటం ఇల్లందు మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బావ్ సింగ్ నాయక్ జన్మదినం సందర్భంగా సోమవారం దిండిగాల రాజేం దర్ కార్యాలయంలో బావ్ సింగ్ పుట్టినరోజు వేడుకలు శాలువతో సత్కరించి పూలదండ అలంకరించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగనాథ్ , అబ్దుల్ నది , జబ్బర్ , వసంతరావు , పోశం, పరికపెల్లి రవి గౌడ్, బీఎస్ఆర్ (గౌడ్), రామ్ లాల్,రాచపల్లి శీనన్న, పాలడుగు రాజశేఖర్ , లలిత్, శివన్న, ఇమ్రాన్, ఉపేందర్,యాకయ్య, కొల్లాపురం వెంకట్,భూక్య హుస్సేన్, బుక్యరాంజి, భూక్య నందు, గూగుల్ మాన్య, కంరు, సర్దార్, మదర్ బి పాల్గొన్నారు.

## ఇల్లందు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్

* **ఐఎన్టీయూసి అనుబంధం తరపున నూతన కమిటీ ఎన్నిక**



ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: ఇల్లందు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఐఎన్టీయూసి అనుబంధం తరపున నూతన కమిటీ ఎన్నికున్నారు. గౌరవ అధ్యక్షులు వేమూరి రామన్న, శివరాత్రి ఎల్లయ్య. ఉపాధ్యక్షులు బత్తుల వెంకట్ నారాయణ, బెల్లంకొండ రవి, ప్రధాన కార్యదర్శి రాసపల్లి శీను, సహాయ కార్యదర్శులు, తాళ్లపల్లి సదానందం, తురక శ్రీను, హమీద్, ప్రచార కార్యాదర్శులు, తుంగపల్లి మహేష్, రక్షణకుమార్, కోశాధికారి, కుక్క వెంకటస్వామి, ఆఫీస్ ఇంచార్జ్ శివరాత్రి ఎల్లయ్య, కమిటీ సభ్యులు, దేవా, రాములు, సుగుణ, నూకల శ్రీను, బత్తుల సతీష్, శివరాత్రి వెంకటేష్, వాసుదేవ్, వెంకటరావు, జాడి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగను ప్రజలు ఆనందంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

* **వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి ) : బతుకమ్మ పండుగను ప్రజలు ఆనందంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. వివేకానందనగర్ డివిజన్‌లో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బతుకమ్మ కుంటల మరమ్మత్తు పనులు, శుభ్రపరిచే కార్యక్రమాలను జి హెచ్ ఎం సి అధికారులు ఏఈ నిఖిల్ ,స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. బతుకమ్మ పండుగను ప్రజలు ఆనందంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునేలా కుంటల మరమ్మత్తు, శుభ్రత, లైటింగ్, నీటి సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అన్ని పనులను జిహెచ్ఎంసి అధికారులు తక్షణమే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి అని అన్నారు.

## ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

* **డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలి**
* **నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా వ్యాప్తంగా నమోదైన ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తు జరిపి, నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీసు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు.ఎస్పీ మాట్లాడుతూ 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించబోమని అన్నారు. నిర్లక్ష్యం చూపే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.

**నేరాలపై కఠిన చర్యలు**

పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎస్పీ సూచించారు. గంజాయి, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి, రవాణా చేసే వారితో పాటు వినియోగదారులపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**సీసీ కెమెరాల ప్రాముఖ్యత**

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని, ప్రజల్లో అవగాహన కల్పించి నివాస ప్రాంతాలు, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు.

* **సాంకేతిక వినియోగం, సైబర్ నేరాలపై అప్రమత్తం**

ప్రాపర్టీ కేసుల్లో ఆధునిక సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని దొంగిలించిన సొత్తును త్వరగా రికవరీ చేయాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని, డబ్బు కోల్పోయిన బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి సహాయం అందించాలని ఆదేశించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణ**

జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి శాశ్వత పరిష్కారాలు చూపాలని ఎస్పీ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై వాహన తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ప్రశంసా పత్రాల ప్రదానం**

అనంతరం, వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రశంసా పత్రాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ చంద్రభాను, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదే

- **పల్లె శేఖర్ రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబును, రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహానికి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుల వల్లే దున్నే వాడికి భూమి దక్కడంతో పాటు వెట్టిచాకిరి విముక్తి కలిగిందన్నారు. వేలాది గ్రామాలు నిజాం కబంధహస్తాల నుంచి విముక్తి చెందాయని, సాయుధ పోరాటంలో 4,500కమ్యూనిస్టులు అమరులయ్యారని గుర్తు చేశారు. వారి చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు కమ్యూనిస్టులంతా కృషి చేయాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు చూపించిన ధైర్యం నిబద్ధత త్యాగనిరతి ప్రజలందరికీ ఎప్పటికీ స్ఫూర్తినిస్తుందన్నారు. రాచరికానికి వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని నేడు మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు కుట్రలు జరుగుతున్నాయని దీనిని మేధావులంతా తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఏఐటిసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, టంగుటూరు రాములు, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, నీళ్ల బిక్షపతి, కుంటి పాపయ్య, సింగపంగ బుచ్చయ్య, పాపగల్ల శంకరయ్య, బెదరకోట యాదయ్య, కేతరాజు శేఖర్, యాదగిరి, రమేష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ పంటల సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి

: **జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం : అంతర్ పంటల సాగుతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ములకలపల్లి మండలం గుట్టగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వెదురు సాగును ఆయన ప్రారంభించారు. సంప్రదాయ పంటలతో పాటు కొత్త పంటలు వేస్తే తక్కువ భూమిలో అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. వెదురు సాగుకు మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా ఉందని, దీని ద్వారా రైతులు స్థిరమైన ఆదాయంతో పాటు గ్రామాల్లోనే ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్ గన్యా నాయక్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏటీఎం వెంకయ్య, ఏపీవో హుస్సేన్, ఎల్ డి ఎం సమ్మక్క మరియు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీజేఆర్ నగర్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాం

* **ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : పీజేఆర్ నగర్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని కలిసి కాలనీలోని పలు సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీ లో త్రాగు నీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించామని అన్నారు. కాలనీ వాసులు కోరిన విధంగా వీధి దీపాలు, కొంతమేర మిగిలిఉన్న సీసీ రోడ్లు త్వరలో నిర్మిస్తామని అన్నారు. ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, సి.హెచ్. భాస్కర్, అగ్రవాసు, మహేష్, బషీర్, ఖలీమ్, సుధాకర్, వెంకట్ , తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నాం

* **అక్రిడిటేషన్ పాలసీపై యాక్షన్ ప్లాన్**
* **జర్నలిస్టుల సమస్యలపై మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష**

హైదరాబాద్ , ప్రజాస్ఫూర్తి: ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐ&పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్‌ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన



జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డ్ లు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటుందని, ఇందుకోసం హై పవర్ కమిటీని కూడా పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీని కూడా పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్ధరించాలని ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలతో పెట్టుకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ కూడా పడుతుంది

* **సీఐటీయూ నేతలు దొడ్డ రవి, కె సత్య, భూక్యా రమేష్ హెచ్చరిక**
* **కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ఆరు గంటల ధర్నా**

ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద భారీ ధర్నా చేపట్టారు. ఉదయం ప్రారంభమైన ధర్నా సాయంత్రం వరకు ఆరు గంటల పాటు కొనసాగింది. సమస్యల పరిష్కారం కోసం నినాదాలు చేస్తూ, వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు.

* **హామీలు అమలు చేయాలి – సీఐటీయూ నేతలు**

ఈ సందర్భంగా సీఐటీయూ నేతలు దొడ్డ రవి, కె. సత్య, భూక్యా రమేష్ మాట్లాడుతూ, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతి కాంగ్రెస్ ప్రభుత్వానికీ తప్పదని హెచ్చరించారు. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

ప్రధాన డిమాండ్లు: పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని, ప్రీ ప్రైమరీ స్కూళ్లను అంగన్వాడీల్లోనే కొనసాగించాలన్నారు. ఎఫ్.ఆర్.ఎస్. పద్ధతిని రద్దు చేసి, అంగన్వాడీ టీచర్లకు




5జీ ఫోన్లు ఇవ్వాలలన్నారు. దసరా సెలవులు వర్తింపజేయాలని, కరెంట్ బిల్లులు, సెంటర్ల కిరాయిలు చెల్లించాలన్నారు. అదనపు భారాలు మోసపొద్దని,.నెట్వర్క్ లేని సెల్ఫోన్లతో ప్రతిరోజూ డేటా పంపమని బలవంతపెట్టడం, క్రచ్ సెంటర్ల పేరుతో అదనపు పనిభారం మోపడం తప్పని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. "అంగన్వాడీలను క్రమంగా ప్రైవేటు యాజమాన్యాలకు అప్పగించే కుట్ర చేస్తే తీవ్రంగా ఎదురు కొంటాం" అని నేతలు స్పష్టం చేశారు.

**25న చలో హైదరాబాద్ పిలుపు**

సమస్యలు తక్షణమే పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించనున్నామని, సెప్టెంబర్ 25న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి కళావతి, గౌరవాధ్యక్షులు రాజ్యలక్ష్మి, జిల్లా నాయకురాళ్లు శైలజ, రత్నకుమారి, భాను, రమ్య, చుక్కమ్మ, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు గురవుతారు

* **ట్రాఫిక్ నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి**
* **ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్.గణేష్**

ముస్తాబాద్, ప్రజాస్ఫూర్తి: మద్యం సేవించి వాహనాలు నడిపితే మత్తులో వాహనంపై నియంత్రణ ఉండక ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్. గణేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మీతోపాటు ఇతరులు కూడా ఈ ప్రమాదంలో బాధితులవుతారని తెలిపారు. మద్యం సేవించి ఎవరూ కూడా వాహనాలను నడుపవద్దని సూచించారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహన దారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, దురదుష్ట వశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే తలకు ఎలాంటి గాయం అవ్వకుండా ప్రాణపాయం నుంచి తప్పించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వాహనదారుడు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, ఒకవేళ ఇస్తే చట్టపరంగా చర్యలుంటాయని తెలిపారు. రానున్న దసరా పండగ నేపథ్యంలో ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడపటం, బతుకమ్మల సమయంలో భారీ సౌండ్లు చేసి హారన్లు, సైలెన్సర్లు, స్మోక్ రిలీజ్ చేసే సైలెన్సర్లతో పట్టుబడితే చర్యలు వాహనాన్ని సీజ్ చేసి, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించి, రోడ్డు ప్రమాద రహిత సమాజంలో భాగస్వామ్యులు కావాలని అన్నారు.

## సుభాష్ నగర్ వర్షపు నీటి పైప్లైన్ ఏర్పాటుకు అడ్డంకులు తొలగించాలి

* **ప్రజావాణీలో బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు**




జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : కెమికల్ నాలా వరకు పనులు చేయాల్సి ఉన్నప్పటికీ, కొంతమంది వ్యక్తులు లేఔట్ రోడ్డును ఆక్రమించి షెడ్లు, గోడౌన్ నిర్మింస్తున్నారని, రోడ్డును ఆక్రమించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్ కలిసి డిప్యూటీ కమిషనర్ నరసింహ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఉమామహేశ్వర్ కాలనీ, సుభాష్ నగర్ సహా పలు కాలనీలు ప్రతి ఏడాది ఫాక్స్ సాగర్ నిండిపోవడం వల్ల జలమయమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కేపీ వివేకానంద సూచనలతో ఉమామహేశ్వర్ కాలనీ నుండి ఫాక్స్ సాగర్ తూము మీదుగా కెమికల్ నాలా వరకు వర్షపు నీటి పైప్లైన్ ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు.మొదటి విడతలో ఫాక్స్ సాగర్ స్లూస్వాల్ వరకు పైప్లైన్ ఏర్పాటయ్యింది.రెండో విడతలో స్లూస్వాల్ నుండి సుభాష్ నగర్ మీదుగా.



## క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

* **దేవలమ్మ నాగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ**
* **డీసీపీ ఆకాంక్ష్ యాదవ్**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: క్రమశిక్షణ, పట్టుదలతో చదివి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని యాదాద్రి భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రకాశం ఇన్ స్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ స్టడీ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.1.20లక్షల విలువైన దుస్తులను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ హాజరయ్యారు. విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. దుస్తులు అందించిన ట్రస్ట్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు



నిర్వహించారు. అనంతరం డిసిపి ఆకాంక్ష్ యాదవ్ ను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎలికట్టే గురువా రావు, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్, ట్రస్ట్ చైర్మన్ పి మోహన్ రావు, టంగుటూరి ప్రకాశం పంతులు మనుమడు, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి టంగుటూరు శ్రీరామ్, కోమటిరెడ్డి నరసింహారెడ్డి, గట్టు ప్రియాంక, సుగుణమ్మ, ఉపాధ్యాయులు శివ జ్యోతి, దేవని, ఉస్మాన్, శ్రీలత, అంజయ్య, నిర్మల, రాణి, కవిత, శారద, విజయలక్ష్మి, విజయ, విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ప్రకృతి హరిత దీక్షురాలు పారుల్‌కు మదర్ తెరిసా సేవా రత్న జాతీయ పురస్కారం

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : ప్రకృతి సేవలో విశేష కృషి చేస్తున్న ప్రకృతి హరిత దీక్షురాలు, సెయింట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థిని కె. పారుల్‌కు ప్రతిష్టాత్మకమైన మదర్ తెరిసా సేవా రత్న అవార్డు 2025 లభించింది. సోమవారం విజయవాడలో జరిగిన మదర్ సర్వీసెస్ సొసైటీ మూడవ వార్షికోత్సవంలో ఈ అవార్డు ప్రధానం చేయబడింది.2021లో మొక్కల రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రకృతి హరిత దీక్ష స్వీకరించిన పారుల్, అప్పటి నుండి నిరంతరం పచ్చదనం కోసం కృషి చేస్తూ, విద్యాభ్యాసంతో పాటు వృక్షారోపణలో ముందుండి సేవలందిస్తున్నారు. "చదువుతో పాటు ఎల్లప్పుడూ మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షించడమే నా లక్ష్యం" అని పారుల్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో మన్ కీ బాత్ కె.ఎన్. రాజశేఖర్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరు పారుల్‌ను ఆదర్శంగా తీసుకొని పర్యావరణ సంరక్షణలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.ప్రకృతి హరిత దీక్ష గౌరవ సలహాదారులు సంగం వెంకట పుల్లయ్య, షేక్ దస్తగిరి, లగడపాటి రమేష్ చంద్ర్, సతీష్, గౌస్ బాయ్, ఇంగ్లీష్ మీడియా బాలు, యంగ్ ఇండియన్




బాలు, వరల్డ్ ఎన్విరాన్మెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యదర్శి బరిగల భూపేష్, రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షుడు ముస్తాఫా, ప్రజాకవి తూముల శ్రీనివాస్, జి. సుగుణ రావు, యోగా నిపుణురాలు యోగ రాణి తదితరులు పాల్గొన్నారు. అలాగే, పారుల్ తల్లిదండ్రులను కూడా వేదికపై సత్కరించారు. ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న ఆమె తండ్రి, ఇప్పటి వరకు సుమారు 10 వేల మందికి రక్తదానం చేసి అనేక తలసేమియా బాధితుల ప్రాణాలను కాపాడారు. ఈ గొప్ప సేవను పలువురు వక్తలు ప్రశంసించారు

## అంగన్వాడీ టీచర్లపై జగద్గిరిగుట్ట పోలీసుల అత్యుత్సాహం

* **పోలీసులు అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు**
* **సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్**



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : రాష్ట్రంలో ఉన్న అంగన్వాడి టీచర్ల హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలకు పిలుపునివ్వడంతో సోమవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక అంగన్వాడీ టీచర్ ను ఉదయం ఏడు గంటలకు జగద్గిరిగుట్ట పోలీసులు వచ్చి అక్రమంగా పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి ఆ టీచర్ తో నేను ఎక్కడికి వెళ్ళను ఏ ఆందోళనలో పాల్గొనని లెటర్ రాపించుకొని వదిలివేయడం జరిగిందని ప్రజాస్వామ్యం లో తమ సమస్యలను చెప్పే అవకాశాన్ని కూడా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తుందని జగద్గిరిగుట్ట పోలీసులు తీసుకెళ్లిన టీచర్ ఇంటికి పోలీసు వ్యాను రాగానే భయభ్రాంతులకు గురై తనను ఎందుకు పోలీస్ స్టేషన్ కు రమ్మంటున్నారు మాకు ఈరోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఉంది తొందరగా వెళ్ళాలి అని చెప్పినా వినకుండా బలవంతంగా ఎందుకు తీసుకెళ్తున్నారో తెలియక మానసిక వేదనకు గురై తీవ్ర ఇబ్బంది పడిందని కనీసం పోలీసులు స్టేషన్ కు తీసుకెళ్లే ముందు ఆ టీచర్ ని ఎందుకు తీసుకెళ్తున్నారు ఆమె ఆందోళనలో పాల్గొంటుందా లేదా అనే విషయాన్ని కూడా తెలుసుకోకుండా ఎస్సై స్టేషన్ కు తీసుకురమ్మన్నారని బలవంతంగా తీసుకెళ్లటం ఎంత వరకు న్యాయమో ఆలోచించాలని ఆమె మనోవేదనతో ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారో కూడా చెప్పాలని అన్నారు, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కార్మికులు రైతులు మహిళలు తమ హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తా ఉంటే ప్రభుత్వాలు మాత్రం సమస్యలు పరిష్కరించకపోగా అక్రమ అరెస్టులతో భయంభ్రాంతులకు గురిచేసి ఉద్యమాలను ఆపాలని చూస్తుందని. ఇలా చేసిన ఏ ప్రభుత్వం ఇప్పటిదాకా మనుగడ సాగించలేదని అన్నారు.

## తెలంగాణ జర్నలిస్టులకు గుడ్ న్యూస్.. అక్రిడిటేషన్‌లపై మంత్రి పొంగులేటి కీలక అప్డేట్




మంచిర్యాల, సెప్టెంబర్ 15 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి, ఐ&పీఆర్ స్పెషల్ కమిషనర్ సీహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జీ.మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్టల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటుందని, ఇందుకోసం హైపవర్ కమిటీని కూడా పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీని కూడా పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్‌ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్ధరించాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తది తరులు పాల్గొన్నారు.

## సమాజానికి అత్యున్నతమైన సేవల్ని అందిస్తున్న వారికి ఘన సత్కారం




కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : సమాజానికి అత్యున్నతమైన సేవల్ని అందిస్తున్న వారికి ఘనంగా సత్కరించారు. సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ కమలాకర్, డాక్టర్ యోబు, సరస్వతి,శోభా లు పాల్గొని ముగ్గురిని గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ కి జీవిత సాఫల్య పురస్కారం, కల్పనా మంతెన కి సుసరుత సేవ రత్న పురస్కారం, శ్రవణ్ రెడ్డీ కి బెస్ట్ ఫార్మసి మేటేనేన్స్ అవార్డులను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ మొత్తం లో 700 మంది రేఖి థెరపిస్ట్ ల ను తయారు చేయడమే కాకుండా, 11 మంది ని గ్రాండ్ మాస్టర్ ల ను తయారు చేసారన్నారు. కుటుంబ భాద్యతలని,వృత్తి బాధ్యతలను సమానం గా పోషిస్తున్నారన్నారు. వీరిని సత్కరించటం మమ్మల్ని మేము సత్కరించటం గా భావిస్తున్నామన్నారు.కల్పనా మంతెన మాట్లాడుతూ రాందేవ్ రావు హాస్పటల్ లో గత 15 సంవత్సరాలు గా సమాజానికి అత్యున్నతమైమ సేవల్ని అందిస్తున్నారన్నారు. సమాజం లో అట్టడుగు వర్గాలకి అత్యున్నతమైన మెడికల్ వైద్య పరమైన సహాయ సహకారాలని స్కూల్ హెల్త్ ప్రోగ్రాము ని నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. వీరికి అబ్దుల్ కలం పేరుమీద అవార్డు ని ప్రదానం చేయడం జరిగిందన్నారు. నల్ల శ్రవణ్ కుమార్ రెడ్డీ గత 18 సంవత్సరాలుగా రాందేవ్ రావ్ ఆసుపత్రి లో అత్యున్నతమైన ఫార్మసీ సేవలు అదించడమే కాకుండా అనేక మందికి అన్నదానం, రక్త దానం, అత్యవసర పరిస్థితి లో ఉన్న రోగులకి సేవచేయడం ద్వారా శ్రవణ్ రెడ్డీ కి ఈ అవార్డు ని ప్రధానం చేయడం ఆర్గనైజషన్ వారు అత్యంత గౌరవ పురస్కారం గా భావిస్తున్నారన్నారు. లక్ష్మి కమలాకర్ మాట్లాడుతూ తనకు జీవిత సఫల్య పర్సుకారాన్ని ఇచ్చిన యాక్టివ్ నౌ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.కల్పనా మంతెన మాట్లాడుతు ఈ అవార్డు తీసుకోవడం ద్వారా తన భాద్యత మరింత పెరిగిందని రాందేవ్ రావ్ ఆసుపత్రి సేవలను కూకట్పల్లి ప్రాంతానికే కాకుండా మిగతా పరిసర ప్రాంతాలకు విస్తరించాలని తెలిపారు.శ్రవణ్ రెడ్డీ మాట్లాడుతూ సమాజం పట్ల మరింత భాదతాయూతం గా ప్రవర్తిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమం లో యాక్టివ్ నౌ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కె.ఎస్. మూర్తి పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో 77 మంది ప్రతినిధులను సత్కరించడం జరిగింది

# ఇదేమి పని... ?







- గుంతలు పడటం.. పూడ్చడం
- బిల్లుల కోసం తాత్కాలికంగా పనులు
- చిన్నపాటి వర్షా నికే మళ్లీ గుంతలు
- అడుగులోతు గుంతలతో వాహనదారుల ఇక్కట్లు
- రామవరం గోధుమవాగుపై తస్మాత్ జాగ్రత్త!!

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:జాతీయ రహదారి లో గుంతలు పడటం..వాటిని పూడ్చడం... బిల్లులు చేసుకోవడం... మళ్లీ ఇదే తంతు. ఇలా ఒకటి కాదు రెండు కాదు. పదులు... వందల సార్లు రిపీట్ అవుతూనే ఉంది. ఆ గుంతలను తాత్కాలికంగా పూడ్చకుండా శాశ్వత పరిష్కారం మాత్రం చూపడంలేదు. దీంతో వాహనదారులు ప్రతినిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. ఆ దారి వెంట కొత్తగా వచ్చే వాహనదారులైతే ఇక ప్రమాదాలను పలకరించాల్సిందే. కొత్తగూడెం -విజయవాడ జాతీయ రహదారి రామవరం గోధుమ వాగు వంతెనపై ఏర్పడుతున్న గుంతలు వాహనాదారులకు పెద్ద తలనొప్పిగా మారాయి. ప్రతి ఏడాది వర్షాకాలం వస్తే వంతెనపై గుంతలు ఏర్పడటం, వాటిని అధికారులు మొక్కుబడిగా పూడ్చడం, మళ్లీ వర్షం పడగానే అదే గుంతలు తిరిగి పునరావృతం కావడం సర్వసాధారణమైపోయింది. ఈ రహదారి గుండా భారీ బొగ్గు టిప్పర్లు, వివిధ లోడ్‌లతో వెళ్లే భారీ వాహనాలు, వందలాది బస్సులు ప్రతినిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. వీటితోపాటు బొగ్గుగనులకు వెళ్లే కార్మికులు, ఇతర పనులపై వచ్చే ద్విచక్ర వాహనదారులు, కార్లు, ఆటోల వంటివి కూడా ఈ రహదారి గుండా వేల సంఖ్యలో ప్రయాణం కొనసాగిస్తాయి. అయితే ప్రతీ వర్షాకాలం గోధుమ వాగుపై ఉన్న పాత వంతెనపై గుంతలు పడటం సర్వసాధారణంగా ఉండటం, వాటి పరిస్థితిపై న్యూస్ పేపర్లు, టీవీ ఛానళ్లు, సోషల్ మీడియాల్లో వార్తా కథనాలు రావడం, అధికారులు స్పందించి తాత్కాలికంగా ఆ గుంతలను పూడ్చడం. ఇది నిత్యకృత్యంగా మారింది. శాశ్వతంగా రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నా అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. ప్రజా ధనాన్ని వృథా చేస్తూ బిల్లులు పెడతారు, జేబులు నింపుకుంటారు కానీ గుంతలకు శాశ్వత పరిష్కారం మాత్రం చూపలేకపోతున్నారు అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నిసార్లు గుంతల మరమ్మతుల పేరుతో ఖర్చు చేసిన డబ్బుతో కొత్త రోడ్డు వేయవచ్చని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాలతో గుంతలు పూడ్చినా, ఈ మధ్య ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అధికారులు హడావుడిగా మరమ్మతులు చేసినా, తాజాగా కురుస్తున్న వర్షాలకు మరలా గుంతలు పునర్దర్శనం ఇస్తున్నాయి. 'ఇది అధికారుల నిర్లక్ష్యమా..? లేక నాసిరకం పనులకు నిదర్శనమా..?' అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. రాత్రి సమయంలో వాహనాలు గుంతల్లో పడిపోవడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అదానీ గ్రూప్‌నకు కేదార్‌నాథ్ రోప్‌వే కాంట్రాక్ట్



ఢిల్లీ: సోన్‌ప్రయాగ్‌కేదార్‌నాథ్ మధ్య రోప్‌వే నిర్మించేందుకు ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ కాంట్రాక్ట్‌ను దక్కించుకుంది. ఈ మేరకు కంపెనీ సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. సోన్‌ప్రయాగ్, కేదార్‌నాథ్ మధ్య సుమారు 12.9 కిలోమీటర్ల పొడవు రోప్ వే నిర్మాణానికి ఈ ఏడాది మార్చిలో కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకు రూ.4,081 కోట్లు అవుతుందని అంచనా వేసింది. జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్ ఒకటి. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ జిల్లాలో సముద్ర మట్టానికి 3,583 మీటర్ల ఎత్తులో ఉంటుంది. ఏటా ఆరు నుంచి ఏడు నెలలపాటు మాత్రమే ఆలయం తెరిచి ఉంచుతారు. ఆ కాలంలోనే సుమారు 20 లక్షల మంది భక్తులు దర్శనానికి వస్తారు. కేదార్‌నాథ్ వెళ్లేందుకు సోన్‌ప్రయాగ్ వరకు రహదారి మార్గం ఉంది. అక్కడి నుంచి కేదార్‌నాథ్ ఆలయానికి చేరుకోవాలంటే యాత్రికులు 16 కి.మీ పైకి ఎక్కాల్సి వస్తోంది. ఈ ప్రయాణం కాలినడకన, మోసేవాళ్లు, గుర్రాలపై లేదా హెలికాప్టర్ ద్వారా మాత్రమే సాధ్యమవుతోంది. రోప్‌వే అందుబాటులోకి వస్తే 36 నిమిషాల్లోనే ప్రయాణం పూర్తవుతుంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ రోడ్స్, మెట్రో, రైలు, వాటర్ డివిజన్ ఈ ప్రాజెక్ట్ చేపట్టనుంది. ఈ రోప్‌వే ద్వారా గంటకు ఒకవైపు 1,800 మంది యాత్రికులను తరలించొచ్చు. తద్వారా రోజుకు 18 వేల మందికి దర్శనభాగ్యం కల్పించొచ్చు. ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి ఆరేళ్లు పడుతుందని కంపెనీ పేర్కొంది. కేదార్‌నాథ్ రోప్‌వే కేవలం ఇంజినీరింగ్ ప్రాజెక్ట్ మాత్రమే కాదని, భక్తి, ఆధునిక మౌలిక సదుపాయాల మధ్య వారధి అని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉత్తరాఖండ్ ప్రజలకు ఉద్యోగాలు, ఉపాధి, పర్యాటక అభివృద్ధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

## ప్రధాని మోదీకి సన్నిహితులంటూ ఎవరూ లేరు

**: స్మృతి ఇరానీ**



ప్రధాని నరేంద్ర మోదీ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అంశాలపై కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయనకు సన్నిహితులంటూ ఎవరూ లేరని పేర్కొన్నారు. బాలీవుడ్ నటి సోహా అలీఖాన్ నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె.. మోదీ విషయంలో ఒక పెద్ద అపోహను తొలగిస్తానంటూ ఈమేరకు మాట్లాడారు. "మోదీకి దగ్గరి మనుషులంటూ ఎవరూ లేరు. మాకు సన్నిహితుడని ఎవరైనా చెబుతున్నారంటే.. వారికి ఆయన గురించి పూర్తిగా తెలియదన్నట్లే. లేకపోతే.. వారు అబద్ధం చెబుతున్నట్లు లెక్క. ఒక గొప్ప ఉద్దేశంతో మోదీ తన ఇంటిని విడిచిపెట్టారు. దాన్ని సాధించే ప్రయత్నంలో అంతగా సహకరించని వ్యక్తులను ఎప్పుడూ తీసుకోలేదు. తనకు ఒకే జీవితం ఉందని, దాన్ని దేశసేవకు అంకితం చేయాలన్నదానిపై స్పష్టత ఉంది. ఏ విధంగా పని చేయాలో నేర్పుతారు. మనం చేస్తున్న పనేంటో మనకు బాగా తెలిసి ఉండటం మంచిది. ఒక అంశంపై ఏళ్ల క్రితం ఏం మాట్లాడారో కూడా ఆయన గుర్తుంచుకుంటారు" అని స్మృతి ఇరానీ తెలిపారు. తాను రెండు పర్యాయాలు రాజ్యసభకు నామినేట్ కావడం వెనుక ప్రధాని మోదీ తోడ్పాటు ఉందని స్మృతి ఇరానీ తెలిపారు. "ఆయన నేతృత్వంలో నేను పదేళ్లు మంత్రిగా పనిచేశాను. రాజ్యసభలో నాకు లభించిన రెండు అవకాశాలూ మోదీ చొరవతోనే సాధ్యమయ్యాయి" అని చెప్పారు. ఇదిలా ఉండగా.. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలైన స్మృతి ఇటీవల టీవీ సీరియల్‌లో రీ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. తాను ఫుల్‌టైమ్ రాజకీయ నాయకురాలినని, పార్ట్‌టైమ్ యాక్టర్ అని పేర్కొన్నారు.

## 'సమీప ఆసుపత్రికి తీసుకెళ్లమని వేడుకున్నా'.. బీఎండబ్ల్యూ ఘటనలో కీలక విషయాలు



ఢిల్లీలో బీఎండబ్ల్యూ కారు ఢీకొన్న ఘటనలో కేంద్ర ఆర్థికశాఖ సీనియర్ అధికారి మృతి చెందగా, ఆయన భార్య గాయపడిన విషయం తెలిసిందే. చర్చనీయాంశంగా మారిన ఈ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రమాదం అనంతరం సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలని పదేపదే వేడుకున్నప్పటికీ.. బీఎండబ్ల్యూ డ్రైవర్ వినిపించుకోలేదని మృతుడి భార్య ఆరోపించారు. ఎక్కడో 19 కిలోమీటర్ల దూరంలోని చిన్న హాస్పిటల్‌కు తరలించారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే నిందితురాలు గగన్‌ప్రీత్ కౌర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కేంద్ర ఆర్థికశాఖ ఆధ్వర్యంలోని ఆర్థిక వ్యవహారాల విభాగంలో నవ్‌జ్యోత్‌సింగ్ (52) డిప్యూటీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. భార్య సందీప్ కౌర్‌తో కలిసి ఆదివారం బంగ్లాసాహిబ్‌లోని గురుద్వారా దర్శనానికి వెళ్లారు. తిరుగుప్రయాణంలో ఢిల్లీ కంటోన్మెంట్ మెట్రోస్టేషన్ సమీపంలో వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను బీఎండబ్ల్యూ కారు ఢీకొట్టింది. ఆ సమయంలో గగన్‌ప్రీత్ కౌర్, ఆమె భర్త పరీక్షిత్ అందులో ఉన్నారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన నవ్‌జ్యోత్‌ను వారే మరో వాహనంలో ఆసుపత్రికి తరలించగా.. మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. సందీప్ కౌర్‌కూ గాయాలయ్యాయి. "వెంటనే చికిత్స అందించేందుకు వీలుగా సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలని వేడుకుంటూనే ఉన్నా. అయినప్పటికీ.. బీఎండబ్ల్యూ డ్రైవర్ పట్టించుకోలేదు. 19 కిలోమీటర్ల దూరంలోని జీబీటీ నగర్‌కు తీసుకెళ్లారు. నిందితులకు, అక్కడి వైద్యకేంద్రానికి సంబంధం ఉంది" అని సందీప్ కౌర్ ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే దూరంగా ఉన్న హాస్పిటల్‌కు తీసుకెళ్లారని.. లేకపోతే తన తండ్రి ప్రాణాలు నిలిచేవని నవ్‌జ్యోత్‌సింగ్ తనయుడు ఆరోపించారు.

## రైలు ప్రయాణికులకు అలర్ట్...
# అక్టోబరు 1 నుంచి కొత్త నిబంధన

- అక్టోబర్ 1 నుంచి రైల్వే టికెట్ బుకింగ్‌లో కొత్త నిబంధన అమలు
- జనరల్ రిజర్వేషన్ టికెట్లకు ఆధార్ వెరిఫికేషన్ తప్పనిసరి
- బుకింగ్ ఓపెన్ అయిన మొదటి 15 నిమిషాల పాటు ఈ రూల్ వర్తింపు
- మోసపూరిత బుకింగ్‌లకు అడ్డుకట్ట వేసేందుకే ఈ నిర్ణయం
- ఇప్పటికే తత్కాల్ టికెట్లకు ఈ విధానం అమలులో ఉంది
- ప్రయాణికులు తమ ఐఆర్‌సీటీసీ ఖాతాలకు ఆధార్‌ను లింక్ చేసుకోవాలని సూచన



**ఢిల్లీ, సెప్టెంబర్ 15 :** దేశవ్యాప్తంగా రైలు ప్రయాణికులకు ఇది ఒక ముఖ్యమైన అప్‌డేట్. రైల్వే టికెట్ల బుకింగ్ వ్యవస్థలో పారదర్శకత పెంచేందుకు, మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. 2025 అక్టోబర్ 1 నుంచి జనరల్ రిజర్వేషన్ టికెట్ల బుకింగ్‌కు కూడా ఆధార్‌ను తప్పనిసరి చేయనుంది. అయితే, ఈ నిబంధన బుకింగ్ ప్రక్రియ మొత్తానికి కాకుండా, టికెట్లు అందుబాటులోకి వచ్చిన మొదటి 15 నిమిషాల వరకు మాత్రమే వర్తిస్తుంది.

**ఏమిటీ కొత్త నిబంధన?**

ప్రస్తుతం తత్కాల్ టికెట్లు బుక్ చేసుకోవాలంటే ఐఆర్‌సీటీసీ ఖాతాకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా ఉంది. ఇప్పుడు ఈ విధానాన్ని జనరల్ కోటా టికెట్లకు కూడా విస్తరించారు. ఉదాహరణకు, ఒక ప్రయాణికుడు నవంబర్ 15న ప్రయాణించేందుకు శివ గంగ ఎక్స్‌ప్రెస్‌లో టికెట్ బుక్ చేసుకోవాలనుకుంటే, నిబంధనల ప్రకారం 60 రోజుల ముందుగా, అంటే సెప్టెంబర్ 16న అర్ధరాత్రి 12:20 గంటలకు బుకింగ్స్ ఓపెన్ అవుతాయి. కొత్త నిబంధన ప్రకారం, 12:20 నుంచి 12:35 గంటల మధ్య, అంటే మొదటి 15 నిమిషాల పాటు కేవలం ఆధార్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న ఐఆర్‌సీటీసీ యూజర్లు మాత్రమే టికెట్లు బుక్ చేసుకోగలరు. ఆధార్ లింక్ లేని ఖాతాదారులకు ఆ సమయంలో బుకింగ్ చేసుకునే అవకాశం ఉండదు. ఈ కీలకమైన సమయంలోనే టికెట్లకు అత్యధిక డిమాండ్ ఉంటుంది కాబట్టి, నిజమైన ప్రయాణికులకు న్యాయం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

**పండగల సీజన్‌లో ప్రయోజనం**

దీపావళి, హోలీ, ఛాత్ పూజ వంటి ప్రధాన పండగల సమయంలో, అలాగే పెళ్లిళ్ల సీజన్‌లో రైలు టికెట్లకు తీవ్రమైన పోటీ ఉంటుంది. బుకింగ్స్ ప్రారంభమైన కొద్ది క్షణాల్లోనే టికెట్లు అయిపోతాయి. ఈ డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని కొందరు అక్రమార్కులు, ఏజెంట్లు మోసపూరిత పద్ధతుల్లో టికెట్లను బ్లాక్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ కొత్త ఆధార్ ఆధారిత నిబంధనతో ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని రైల్వే బోర్డు భావిస్తోంది. దీనివల్ల సాధారణ, నిజమైన ప్రయాణికులకు టికెట్లు దొరికే అవకాశాలు మెరుగుపడతాయి. ఇప్పటికే 2025 జూలై నుంచి తత్కాల్ బుకింగ్‌కు ఈ విధానం విజయవంతంగా అమలవుతున్న నేపథ్యంలో, ఇప్పుడు జనరల్ కోటాకు కూడా దీనిని విస్తరించారు.

**ప్రయాణికులు ఏం చేయాలి?**

ఈ మార్పుల నేపథ్యంలో ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండాలంటే, అక్టోబర్ 1లోగా తమ ఐఆర్‌సీటీసీ యూజర్ ఐడీకి ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని రైల్వే శాఖ సూచిస్తోంది. సాధారణంగా రైలు టికెట్ల జనరల్ రిజర్వేషన్ విండో ప్రతిరోజూ అర్ధరాత్రి 12:20 గంటల నుంచి రాత్రి 11:45 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. కొత్త రూల్ కేవలం మొదటి 15 నిమిషాలకు మాత్రమే వర్తిస్తుంది. ఈ మార్పు ద్వారా దేశంలోని కోట్లాది మంది ప్రయాణికులకు మరింత సురక్షితమైన, న్యాయమైన టికెటింగ్ ప్రక్రియను అందించడమే తమ లక్ష్యమని రైల్వే అధికారులు స్పష్టం చేశారు.

## బిహార్ అభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్నారు: ప్రధాని మోదీ

- ఎన్డీయేలోనే ఉంటా.. ఎక్కడికీ వెళ్లను: నీతీశ్



పేద ప్రజలను ఆదుకోవడమే తన ధ్యేయమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు నాలుగు కోట్ల పక్కా గృహాల పంపిణీ చేపట్టామని, మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నట్లు వెల్లడించారు. బిహార్‌లోని పూర్ణియాలో దాదాపు రూ.36 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన అనంతరం ప్రసంగించారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల హయాంలో రాష్ట్రంలో దుష్పరిపాలన సాగిందంటూ మండిపడ్డారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీలకు ప్రజలు తగిన సమాధానం చెబుతారన్నారు. "బిహార్‌లో ప్రతిపక్షాలు చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నాయి. కానీ, మా సర్కారు వారిని తరిమేస్తుంది. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనాపరమైన వైఫల్యాల కారణంగా రాష్ట్రం చాలా నష్టపోయింది. రాష్ట్రాభివృద్ధిని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆ పార్టీల నేతలు కేవలం తమ కుటుంబాలను పట్టించుకుంటారు. నేను మాత్రం 'సబ్‌కా సాథ్.. సబ్‌కా విశ్వాస్'ను నమ్ముతాను" అని మోదీ పేర్కొన్నారు. అంతకుముందు పూర్ణియా విమానాశ్రయంలో తాత్కాలిక టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎం నీతీశ్ కుమార్, పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్జేడీ, కాంగ్రెస్‌లతో గతంలో పొత్తులు కుదుర్చుకోవడంపై చింతిస్తున్నట్లు సీఎం నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. అధికారాన్ని పంచుకున్నప్పుడల్లా ఆ పార్టీలు దుర్మార్గాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని సభా వేదికగా ప్రధాని మోదీకి హామీ ఇచ్చారు. "బిహార్‌లో తొలిసారి 2005లో జేడీయూ భాజపా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. సొంత పార్టీ నేతల బలవంతంతో ఒకటి రెండుసార్లు వేరే కూటముల్లో చేరాను. కానీ, అదంతా గతం. ఆ పార్టీలతో ఎప్పుడూ సౌకర్యంగా లేను. అధికారాన్ని పంచుకున్నప్పుడల్లా దుర్మార్గంగా వ్యవహరించాయి. ఇప్పుడు తిరిగి వచ్చాను. ఇకపై ఎక్కడికీ వెళ్లను" అని వ్యాఖ్యానించారు.

## చట్టవిరుద్ధంగా ఉంటే..
# 'ఎస్ఐఆర్'ను రద్దు చేస్తాం: ఈసీకి 'సుప్రీం' హెచ్చరిక

బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణ లో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేకపోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది. కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజలముందుకు తీసుకువచ్చామని..త్వరలో మరిన్ని ఆధారాలతో ఈసీ చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

# మద్యం కుంభకోణం కేసు.. రెండో అనుబంధ అభియోగపత్రం దాఖలు చేసిన సిట్

అమరావతి: వైకాపా హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణం కేసులో సిట్ అధికారులు సోమవారం రెండో అనుబంధ అభియోగపత్రాన్ని విజయవాడ ఏసీబీ కోర్టులో దాఖలు చేశారు. ఈ కేసులో అప్పటి సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడైన వైకాపా నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి (ఏ38), అతని మిత్రుడు సీహెచ్ వెంకటేశ్‌నాయుడు (ఏ34), ప్రధాన అనుచరుడు ఎం.బాలాజీకుమార్ యాదవ్ (ఏ35), వ్యక్తిగత సహాయకుడు ఈ.నవీన్‌కృష్ణల (ఏ36) ప్రమేయం, పాత్రపై దర్యాప్తులో వెల్లడైన అంశాల్ని తాజా అభియోగపత్రంలో పూర్తి వివరాలను పొందుపరిచినట్లు సమాచారం. మద్యం కేసులో ప్రాథమిక అభియోగపత్రం సహా మూడు ఛార్జిషీట్లు దాఖలు చేశారు. మద్యం సరఫరా కంపెనీల నుంచి కొల్లగొట్టిన ముడుపుల సొమ్ములో కొంత మొత్తాన్ని గత ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులకు చేరవేయడంలో చెవిరెడ్డి భాస్కరరెడ్డి కర్త, కర్మ, క్రియగా వ్యవహరించినట్లు సిట్ దర్యాప్తులో తేల్చింది. ముడుపుల సొమ్ము తరలింపు, కలెక్షన్ పాయింట్లకు చేరవేయడంలో చెవిరెడ్డి



సన్నిహితుడు వెంకటేశ్‌నాయుడు కీలకంగా ఉన్నట్లు, బాలాజీ, నవీన్‌కృష్ణలు వారికి సహకరించినట్లు సిట్ గుర్తించింది. దీనికోసం తుడా వాహనాలు వినియోగించినట్లు తేల్చింది. ఈ సమాచారంతో పాటు ఆ నిధులు ఎవరెవరికి చేర్చారో కూడా ఈ అభియోగపత్రంలో పొందుపరిచినట్లు తెలుస్తోంది. కాల్ డీటెయిల్ రికార్డులు (సీడీఆర్), సెల్ టవర్ లొకేషన్లు, టవర్ డంప్‌లు, డివైస్ యాక్టివిటీ, టోల్ ప్లాజాల దగ్గర వాహనాల కదలికల సమాచారం, ఫోరెన్సిక్ నివేదికల్ని ఈ అభియోగపత్రంతో పాటు కోర్టుకు సమర్పించినట్లు తెలిసింది. మద్యం కుంభకోణం వ్యవహారంలో ఎవరెవరు ఏయే కార్యకలాపాలకు పాల్పడ్డారో, ముడుపుల కేసులతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయనే విషయాలను తాజాగా సమర్పించిన రెండో అనుబంధ అభియోగపత్రంలో సిట్ పొందుపరిచినట్లు సమాచారం. మద్యం కుంభకోణం కేసులో సిట్ ఇప్పటివరకూ 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా చేర్చింది. 12 మందిని అరెస్టు చేసింది. కాల్వ ధనుంజయరెడ్డి (ఏ31), పెళ్లకూరు కృష్ణమోహన్‌రెడ్డి (ఏ32), బాలాజీ గోవిందప్ప (ఏ33), పైలా దిలీప్ (ఏ30)లు బెయిల్‌పై బయటకు రాగా.. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, వెంకటేశ్‌నాయుడు సహా మొత్తం 8 మంది ఇంకా జైల్లోనే ఉన్న విషయం తెలిసిందే.

## కర్నూలులో ప్రైవేటు పాఠశాల గోడ కూలి విద్యార్థి మృతి

కర్నూలు: కర్నూలులో విషాద ఘటన చోటుచేసుకుంది. కవ్వాడి వీధిలోని ప్రైవేటు పాఠశాలలో గోడ కూలి ఓ విద్యార్థి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. స్థానికంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలో రాఖీబ్ (5) ఒకటో తరగతి చదువుతున్నాడు. సోమవారం స్కూల్‌కు ఆలస్యంగా రావడంతో యాజమాన్యం రాఖీబ్‌తో పాటు మరో ఐదుగురు విద్యార్థులను కాంపౌండ్‌లో నిల్చోబెట్టింది. ఈ క్రమంలో ఒక్కసారిగా గోడ కూలడంతో రాఖీబ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఐదుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు.

**మంత్రి టీజీ భరత్ దిగ్భ్రాంతి**

ప్రైవేటు పాఠశాలలో విద్యార్థి మృతిపై మంత్రి టీజీ భరత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



బాలుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి బాలుడి కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు.

## సమాజ నిర్మాణానికి మహిళలే సరైన ఆర్కిటెక్ట్‌లు

**: గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్**

తిరుపతి: మహిళా సాధికారత కేవలం మహిళలనే కాదు.. సమాజాన్నీ వృద్ధి పథంలో నడిపిస్తుందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సు రెండోరోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సతీ సహగమనం, బాల్య వివాహాలు పురాణాల్లో కనిపించవని చెప్పారు. మన వేదాలు, ఉపనిషత్తులు మహిళలను గౌరవించాలని చెబుతున్నాయన్నారు. వారికి గౌరవం లేని చోట ఎన్ని గొప్ప కార్యక్రమాలు చేసినా ఫలితం లేదని పేర్కొన్నారు. ''కుటుంబ సంతోషం ఆ ఇంట్లో మహిళల ఆనందంపై ఆధారపడి ఉంటుంది. ఇదే రాష్ట్రానికి, దేశానికి వర్తిస్తుంది. మొల్ల రామాయణం రాసిన కవయిత్రి మొల్లకు



తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం ఉంది. కేవలం ఆస్తుల్లో భాగస్వామ్యం లేకపోవడం వల్ల మహిళలు చాలా సార్లు తండ్రి, సోదరుడు, భర్తపై ఆధారపడతారు. పురుషాధిక్యత సమాజంలో వారికి రెండో స్థానం ఇచ్చారు. కానీ సమాజ నిర్మాణానికి మహిళలే సరైన ఆర్కిటెక్ట్‌లు. భారత రాజ్యాంగం అందరినీ సమానంగా గుర్తిస్తుంది. లింగ సమానత్వానికి రాజ్యాంగంలో ప్రాధాన్యత ఉంది. మహిళలు ఎన్నో సవాళ్లను దాటి రాజకీయ, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో పురుషులకు గట్టి పోటీ ఇస్తున్నారు. సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో వారి హక్కులను కాపాడేలా తీర్పులు ఇచ్చింది. ఆయా తీర్పులు హక్కులను కాపాడటంలోనే కాదు, సమాజ నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించాయి. ఛత్తీస్‌గఢ్‌లో అత్యధికంగా 14 శాతం మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు. రువాండాలో 30 శాతం పార్లమెంటరీ సీట్లు కేటాయిస్తూ చట్టం చేసిన కొద్ది కాలానికే అక్కడ వృద్ధి పెరిగింది. భారత రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం తక్కువ. విద్య ద్వారానే వారికి సాధికారత సాధ్యం అవుతుంది'' అని గవర్నర్ అన్నారు.

## ఏటా డీఎస్సీ.. తుది ఎంపిక జాబితాలో పేరు లేని వారు నిరుత్సాహపడొద్దు: మంత్రి లోకేశ్



అమరావతి: ఏపీ మెగా డీఎస్సీలో అర్హత పొందిన అభ్యర్థులందరికీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. మెగా డీఎస్సీ తుది ఎంపిక జాబితా విడుదల అనంతరం ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ''మెగా డీఎస్సీ వాగ్దానం నెరవేరింది. ఈ మైలురాయి నా బాధ్యతను మరింత పెంచింది. ఈసారి జాబితాలో పేరు లేని వారు నిరుత్సాహపడొద్దు. హామీ ఇచ్చినట్లు ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం. సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే చేశారు'' అని లోకేశ్ పేర్కొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో భద్రతపై ఫోకస్.. ఏఈవో కీలక నిర్ణయం

ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. దీంతో భక్తుల భద్రతపై టీటీడీ దృష్టి పెట్టింది. ఈ మేరకు తిరుమల అన్నమయ్య భవన్‌లో టీటీడీ విజిలెన్స్, పోలీసు అధికారులతో తిరుపతి ఎస్పీ ఎల్. సుబ్బరాయుడుతో కలిసి అదనపు ఈవో వెంకయ్య చౌదరి సమన్వయ సమావేశం నిర్వహించారు. భక్తుల భద్రత, రవాణా, పార్కింగ్, క్రౌడ్ మేనేజ్మెంట్ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వెంకయ్య చౌదరి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా రోజుకు 435 బస్సులు నడుస్తాయన్నారు. సుమారు 1.60 లక్షల మంది భక్తులకు పికప్, డ్రాప్ సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వాహనాల పార్కింగ్ కోసం తిరుపతిలో 23 ప్రదేశాలను సిద్ధం చేస్తున్నామన్నారు. మాడ వీధుల్లోని గ్యాలరీల్లో 1.85 లక్షల నుంచి 2 లక్షల వరకు భక్తులు



కూర్చునే సదుపాయం ఉందన్నారు. అలాగే అసౌకర్యం కలగకుండా వాహన సేవలను తిలకించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 4200 మంది పోలీసులు, 1500 మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కమాండ్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా క్రౌడ్ మూవ్‌మెంట్, రద్దీ పాయింట్లను రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తారని చెప్పారు. సీఎంతో పాటు రాజ్యాంగపరమైన అధినేతలు, వీఐపీల రాకపోకలకు ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు వెంకయ్య చౌదరి చెప్పారు.

## క్రికెట్, హాకీ టీమ్‌లకు ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు భారత పురుషుల క్రికెట్ జట్టు, మహిళల హాకీ జట్టుకు 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు. ఆసియా కప్ 2025లో రజత పతకం గెలిచిన మహిళల హాకీ జట్టును అభినందించారు. వారు దేశం గర్వపడేలా చేశారని పేర్కొన్నారు. టీమ్ వర్క్, పోరాట స్ఫూర్తిని చూపారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆసియా కప్ 2025లో భాగంగా నిర్వహించిన టీ20 క్రికెట్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై గెలిచిన భారత పురుషుల జట్టుకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. గొప్ప విజయం సాధించారని కొనియాడారు.



## గోదావరి నదిపై WII రిపోర్ట్ వచ్చేసింది..

## విదేశీ చేపలు, ఇసుక తవ్వకాలపై నిపుణుల ఆందోళన

కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ భారతదేశంలోని నదుల పర్యావరణ పరిస్థితులను అంచనా వేసి వాటి సంరక్షణ కోసం సరైన ప్రణాళికలు అమలు చేయడానికి మొత్తం 7 నదులను ఎంపిక చేసింది. గోదావరి నదిపై వైల్డ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పర్యావరణ అధ్యయనం జరిగింది. ఈ అధ్యయన పరిస్థితులపై అటవీ దళాల ప్రధాన సంరక్షిణాధికారిణి డాక్టర్ సువర్ణ అధ్యక్షతన, వైల్డ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా డీన్ డాక్టర్ రుచీ బదోలా ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సోమవారం Work shop నిర్వహించారు. సమావేశంలో రుచి బదోలా మాట్లాడుతూ.. గోదావరి పరివాహక ప్రాంతాన్ని మూడు భాగాలుగా అధ్యయనం చేసినట్లు తెలిపారు. (Upper Godavari మహారాష్ట్ర, Mid Godavari తెలంగాణ, Lower Godavari ఆంధ్రప్రదేశ్) అని వివరించారు. మహారాష్ట్రతో పోలిస్తే తెలంగాణలో గోదావరి తక్కువ కాలుష్యానికి గురైందని పేర్కొన్నారు. అయితే ఇసుక క్వారీల నియంత్రణ సరైన విధంగా అమలు కావడంలేదని, మితిమీరిన ఇసుక తవ్వకాల వల్ల భవిష్యత్తులో ఆనకట్టలు, వంతెనలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాగే, నదీ



జలాల పక్కన నీటిని శుద్ధి చేసే చెట్లు, గడ్డి జాతుల మొక్కలు నాటాలని సూచించారు. సుమారు 25 ఏళ్ల క్రితం భారత్‌లోని నదులు, చెరువుల్లో విదేశీ జాతుల చేప పిల్లలను (ప్రధానంగా ఆఫ్రికన్ జాతి) విడిచారని, ప్రస్తుతం అవి స్థానిక భారతీయ చేపల కంటే ఎక్కువగా విస్తరించినట్లు గుర్తించామని అన్నారు. ముఖ్యంగా కార్ప్ , టిలాపియా అనే చేపలు దేశవ్యాప్తంగా అధిక సంఖ్యలో ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. వలల వాడకం విషయంలో కూడా ప్రత్యేక దృష్టి అవసరమని నిపుణులు సూచించారు. చిన్నపల్ల చేపలను కూడా పట్టే విధంగా వలలను ఉపయోగించడం వల్ల స్థానిక జాతుల పెంపకం దెబ్బతింటుందని, ఇది భవిష్యత్తులో చేపల జనాభా తగ్గిపోవడానికి దారి తీస్తుందని హెచ్చరించారు. అందువల్ల మత్స్యకారులు శాస్త్రీయ పద్ధతిలో వలలను వాడాలని, చిన్న చేపలకు పెరుగుదలకు అవకాశం ఇవ్వాలని సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని పర్యావరణ పరిస్థితులను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం ద్వారా మాత్రమే నది జీవవ్యవస్థను కాపాడగలమని, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతో సమన్వయం చేసుకొని సంరక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో Zoological serve of India నుంచి పాండి, PCB నుంచి Dr. ప్రసాద్, గోదావరి రివర్ మేనేజింగ్ బోర్డ్ మెంబెర్ (టెక్నికల్) అరగేషన్, CCMB చీఫ్ సైంటిస్ట్ Dr ఉమాపతి, CCMB ప్రిన్సిపల్ సైంటిస్ట్ Dr కార్తికేయన్, బయో డైవర్సిటీ నుంచి శిల్పి శర్మ హాజరయ్యారు.

## వచ్చే నెల 9 వరకు APPSC చైర్‌పర్సన్‌గా అనురాధ.. పదవీ విరమణపై ఉత్తర్వులు జారీ

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ని గాడిన పెట్టేందుకు గతంలో కూటమి సర్కార్ అధికారంలోకి రాగానే ఆ బాధ్యతలను సమర్థవంతంగా, నిష్పాక్షికంగా నిర్వహించే అధికారుల కోసం జల్లెడ పట్టింది. ఏ మేరకు గతేడాది అక్టోబర్ 23న ఏపీ



క్యాడర్‌కు చెందిన రిటైర్డ్ ఐపీఎస్ ఏఆర్ అనురాధను ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్‌ను నియమించింది. అయితే, ఏఆర్ అనురాధ ఏపీలో ఇంటెలిజెన్స్ విభాగానికి అధిపతిగా పనిచేసి మంచి అధికారిగా గుర్తింపు పొందారు. డీజీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో విధులు నిర్వర్తించారు. అయితే, తాజాగా ఆమె ఆ పదవి విరమణపై వార్తలు వస్తున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. వచ్చే నెల 9 వరకు ఏఆర్ అనురాధ ఏపీపీఎస్సీ చైర్ పర్సన్‌గా పదవిలో కొనసాగుతారని స్పష్టం చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఇవాళ అధికారిక ఉత్తర్వుల జారీ చేశారు.

## ఆక్వా కల్చర్‌కు తీపికబురు.. రూ. 1.50కే యూనిట్ విద్యుత్

ఆక్వా కల్చర్‌కు ప్రభుత్వం తీపికబురు అందించింది. ఏపీ(Ap)లో 5 లక్షల ఎకరాల్లో ఆక్వా కల్చర్ ఉందని, రూ. 1.50కే యూనిట్ విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించింది. రాయితీ విద్యుత్ అందించేందుకు జోన్‌నాన్ జోన్ కింద విభజించినట్లు స్పష్టం చేసింది. నెల రోజుల్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి రూ. 1.50కు యూనిట్ విద్యుత్ అందివ్వాలని అధికారులను ఆదేశించింది. ఆక్వా ఉత్పత్తులకు ట్రేసబులిటీ, సర్టిఫికేషన్ కంపల్సరీ చేసింది. ఆక్వా కల్చరును ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. పౌల్ట్రీ వేస్ట్ ఇష్టానుసారంగా పడేయకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.

# 8 రోజుల జోరుకు బ్రేక్...

ఫెడ్ భయంతో నష్టాల్లో మార్కెట్లు

యూఎస్ ఫెడ్ సమావేశం ముందు అప్రమత్తంగా మదుపర్లు

స్వల్ప నష్టాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు

గత వారం ర్యాలీ తర్వాత ఐటీ షేర్లలో లాభాల స్వీకరణ

మిడ్, స్మాల్ క్యాప్ షేర్లలో కొనసాగిన కొనుగోళ్ల సందడి

మార్కెట్ పడినప్పుడు కొనుగోలు చేయడమే ఉత్తమమంటున్న నిపుణులు



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లలో ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న లాభాల పరంపరకు సోమవారం బ్రేక్ పడింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ సమావేశం జరగనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించడంతో సూచీలు స్వల్ప నష్టాలతో ఫ్లాట్‌గా ముగిశాయి. జీఎస్టీ సంస్కరణల కారణంగా దేశీయంగా వినియోగం బలంగా ఉండటంతో మార్కెట్లు పెద్దగా పడిపోకుండా నిలదొక్కుకున్నాయి.

వివరాల్లోకి వెళితే, సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 118.96 పాయింట్లు నష్టపోయి 81,785.74 వద్ద స్థిరపడింది. ఉదయం 81,925.51 వద్ద దాదాపు ఫ్లాట్‌గా ప్రారంభమైన ఈ సూచీ, రోజంతా 81,744.70 నుంచి 81,998.51 మధ్య పరిమిత శ్రేణిలో కదలాడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 44.80 పాయింట్ల నష్టంతో 25,069.20 వద్ద ముగిసింది.

"యూఎస్ ఫెడ్ సమావేశం నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. గత వారం భారీగా పెరిగిన ఐటీ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించింది. ఫెడ్ 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను తగ్గిస్తుందని మార్కెట్లు ఇప్పటికే అంచనా వేశాయి. అయితే, భవిష్యత్ వడ్డీ రేట్ల తీరుపై ఫెడ్ ఎలాంటి సంకేతాలు ఇస్తుందోనని ఇన్వెస్టర్లు ఎదురుచూస్తున్నారు" అని మార్కెట్ విశ్లేషకులు తెలిపారు. దేశీయంగా బలమైన వినియోగం, వాణిజ్య ఒప్పందాలపై కొత్త ఆశలు, 2026 ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో కంపెనీల ఆదాయాలు మెరుగుపడతాయన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌కు మద్దతుగా నిలుస్తున్నాయని వారు వివరించారు.

సెన్సెక్స్ స్టాక్స్‌లో ఏషియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, టీసీఎస్, టెక్ మహీంద్రా నష్టపోయాయి. మరోవైపు, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్, ఎల్అండ్‌టీ, అదానీ పోర్ట్స్ లాభాల్లో ముగిశాయి.

రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఆటో సూచీలు నష్టాల్లో ముగిశాయి. అయితే, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ఫిన్ సర్వీసెస్ స్వల్ప లాభాలను నమోదు చేశాయి. ప్రధాన సూచీలు ఫ్లాట్‌గా ఉన్నప్పటికీ, బ్రాడర్ మార్కెట్లలో కొనుగోళ్ల జోరు కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.44%, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.76% మేర లాభపడ్డాయి.

మార్కెట్లలో కొంత లాభాల స్వీకరణ సాధారణమేనని, నిఫ్టీ 25,150 స్థాయిని దాటితే 25,300 వరకు వెళ్లే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి మార్కెట్ పడిపోయినప్పుడు కొనుగోలు చేయడం మంచి వ్యూహమని వారు సూచిస్తున్నారు.

## అమెరికాలో ఖరీదైన ఇంటిని కొనుగోలు చేసిన ముకేశ్ అంబానీ..



**ముంబై:** భారత దిగ్గజ పారిశ్రామిక వేత్త, ఆసియాలోనే అత్యంత సంపన్నుడుగా పేరుగాంచిన రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ గురించి ఒక వార్త నెట్టింట తెగ వైరల్ అవుతోంది. అంబానీకి ప్రపంచవ్యాప్తంగా ఖరీదైన ఆస్తులు, విలాసవంతమైన ఇల్లు ఉన్న విషయం తెలిసిందే. అమెరికా, దుబాయ్ సహా పలు ప్రధాన నగరాల్లో రూ.కోట్ల విలువ చేసే ఆస్తులు ఉన్నాయి. తాజాగా ఆయన అగ్రరాజ్యం అమెరికాలో ఓ ఇంటిని కొనుగోలు చేసినట్లు సమాచారం.

న్యూయార్క్ నగరంలో అత్యంత విలాసవంతమైన ఇంటిని ముకేశ్ అంబానీ కొనుగోలు చేసినట్లు తెలిసింది. ట్రైబెకా ప్రాంతంలో టెక్ బిలియనీర్ రాబర్ట్ పెరాకు చెందిన ఈ ఇంటిని 17.4 మిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్నారు. భారత కరెన్సీ ప్రకారం దాని విలువ రూ.153 కోట్లు అని సమాచారం. ఈ లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాపర్టీని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) అమెరికా విభాగం కొనుగోలు చేసినట్లు సమాచారం.

కాగా, ముకేశ్ అంబానీ రెండేండ్ల క్రితం న్యూయార్క్‌లోని మాన్‌హట్టన్‌లో విలాసవంతమైన ఇంటిని విక్రయించిన విషయం తెలిసిందే. మాన్‌హట్టన్ వెస్ట్ విలేజ్‌లో గల హడ్సన్ నదీ తీరాన అపార్ట్‌మెంట్‌లోని నాలుగో ఫ్లోర్‌లో 2,406 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ లగ్జరీ ఇంటిని అంబానీ 9 మిలియన్ డాలర్లకు (భారత కరెన్సీ ప్రకారం.. రూ.74.5 కోట్లు) విక్రయించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ ఇంటిని విక్రయించిన రెండేళ్లకే న్యూయార్క్ నగరంలోనే మరో లగ్జరీ ఇంటిని అంబానీ కొనుగోలు చేయడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

ఈ భవంతిని టెక్ బిలియనీర్ రాబర్ట్ పెరా 2018లో దాదాపు 20 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. దాన్ని లగ్జరీ హోమ్‌గా అభివృద్ధి చేయాలని భావించారు. కానీ ఆ ప్రణాళికలు కార్యరూపం దాల్చకపోవడంతో దాన్ని అమ్మేయాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా 2021లో 25 మిలియన్ డాలర్లకు ఆ ఇంటిని విక్రయానికి పెట్టారు. తాజాగా, ముకేశ్ అంబానీ కుటుంబం ఈ భవంతిని సొంతం చేసుకుంది.

## స్పైస్‌జెట్ ఉద్యోగులకు జీతాలు చెల్లింపుల్లో ఆలస్యం..!




**న్యూఢిల్లీ:** ప్రముఖ చౌక విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తన ఉద్యోగులకు వేతనాలు చెల్లించడంలో మరోసారి జాప్యం చేస్తోంది. రూ.55,000 వరకు వేతనం కలిగిన జూనియర్ ఉద్యోగులు ఆగస్టు నెలకు సంబంధించి జీతం టైమ్‌కు అందుకోగా.. సీరియర్ సిబ్బంది ఆలస్యంగా జీతాలు అందుకుంటున్నట్లు సమాచారం. కొందరికీ ఇప్పటికీ జీతాలు అందలేదని తెలిసింది. సీనియర్ సిబ్బంది ముఖ్యంగా అసిస్టెంట్ మేనేజర్ స్థాయి, అంతకంటే ఎక్కువ స్థాయిలో ఉన్న వారికి కనీసం 10-15 రోజులు ఆలస్యంగా వేతనాలు అందుతున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై సంస్థ ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. గత ఆర్థిక సంవత్సరం స్పైస్‌జెట్ వార్షిక నివేదిక ప్రకారం, సంస్థలో 4,894 మంది శాశ్వత సిబ్బందితో సహా మొత్తం 6,484 మంది ఉద్యోగులు ఉన్నారు. కాగా, గతంలో ఈ సంస్థ అనేకసార్లు తమ ఉద్యోగులకు వేతనాలు చెల్లించడంలో జాప్యం చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.




# 11 ఏళ్ల నిరీక్షణకు తెర..

## దులీప్ ట్రోఫీ విజేతగా సెంట్రల్ జోన్

ఫైనల్లో సౌత్ జోన్‌పై 6 వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయం

65 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో నాలుగు వికెట్లు కోల్పోయిన సెంట్రల్

ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా యశ్ రాథోడ్, సిరీస్ హీరోగా సారాంశ్ జైన్

కెప్టెన్‌గా రజత్ పాటిదార్‌కు ఈ ఏడాది ఇది రెండో మేజర్ ట్రోఫీ




**న్యూఢిల్లీ:** సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ సెంట్రల్ జోన్ దులీప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. సోమవారం ముగిసిన ఫైనల్లో సౌత్ జోన్‌పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించి, 11 ఏళ్ల తర్వాత టైటిల్‌ను ముద్దాడింది. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో 65 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదన ఆద్యంతం ఉత్కంఠగా సాగింది.

ఐదో రోజు పిచ్ బౌలర్లకు అనుకూలిస్తుండటంతో స్వల్ప లక్ష్య ఛేదన సెంట్రల్ జోన్‌కు అంత సులువు కాలేదు. సౌత్ జోన్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి సెంట్రల్ బ్యాటర్లను పరీక్షించారు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అంకిత్ శర్మ, పేసర్ గుర్జప్నీత్ సింగ్ చెలరేగడంతో సెంట్రల్ జోన్ వరుసగా వికెట్లు కోల్పోయింది. దానిశ్ మలేవార్ (5), కెప్టెన్ రజత్ పాటిదార్, శుభమ్ శర్మ, సారాంశ్ జైన్‌లు త్వరగా ఔటవ్వడంతో సెంట్రల్ క్యాంపులో కాస్త ఆందోళన నెలకొంది.

అయితే, ఈ క్లిష్ట సమయంలో తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో యశ్ రాథోడ్ (13 నాటౌట్), అక్షయ్ వాడ్కర్ (19 నాటౌట్) బాధ్యతాయుతంగా ఆడారు. మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడుతూ జట్టును విజయ తీరాలకు చేర్చారు. 20.3 ఓవర్లలో సెంట్రల్ జోన్ 4 వికెట్లు కోల్పోయి 66 పరుగులు చేసి, ఏడోసారి దులీప్ ట్రోఫీని గెలుచుకుంది.

మ్యాచ్ అనంతరం సెంట్రల్ కెప్టెన్ రజత్ పాటిదార్ మాట్లాడుతూ.. "ట్రోఫీలు గెలవడం ఏ కెప్టెన్‌కైనా సంతోషాన్నిస్తుంది. మా ఆటగాళ్లు టోర్నీ అంతటా గొప్ప పోరాట పటిమ చూపించారు. పిచ్ పొడిగా ఉండటంతోనే ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాం" అని తెలిపాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఐపీఎల్ టైటిల్ అందించిన పాటిదార్‌కు ఈ ఏడాది ఇది రెండో పెద్ద ట్రోఫీ.

సౌత్ జోన్ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ.. "ఈ అనుభవం నుంచి ఎంతో నేర్చుకుంటాం. రెండో ఇన్నింగ్స్‌లో మేం బాగా పోరాడాం. అంత సులభంగా ఓటమిని అంగీకరించనందుకు సంతోషంగా ఉంది" అని అన్నాడు. ఈ మ్యాచ్‌లో యశ్ రాథోడ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', సారాంశ్ జైన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు దక్కాయి.

## మ్యాచ్ రిఫరీని తొలగించండి..





డిమాండ్ చేసిన పాకిస్థాన్

**దుబాయ్:** ఆసియాకప్‌లో ఇండియా, పాకిస్థాన్ మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌కు రిఫరీగా ఆండీ పైక్రాఫ్ట్ విధులు నిర్వర్తించిన విషయం తెలిసిందే. అయితే ఆయన్ను తక్షణమే ఆసియాకప్ నుంచి తొలగించాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు డిమాండ్ చేసింది. ఇండియాతో మ్యాచ్ జరిగిన సమయంలో రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ వ్యవహార శైలి సరిగా లేదని, ఆయన ఏసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు పీసీబీ ఆరోపించింది.

69 ఏళ్ల పైక్రాఫ్ట్.. జింబాబ్వే మాజీ క్రికెటర్. ఆదివారం జరిగిన ఇండో, పాక్ మ్యాచ్‌కు రిఫరీగా చేశాడు. ఆ మ్యాచ్‌లో ఇరు జట్ల ఆటగాళ్లు షేక్‌హ్యాండ్ ఇచ్చుకోలేదు. దీంతో ఈ అంశంపై వివాదం ముదురుతోంది. ఆసియా కప్ నిర్వహణ.. ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ పరిధిలోనే జరుగుతున్నా.. తమ ఫిర్యాదును ఐసీసీకి అందజేసినట్లు పీసీబీ పేర్కొన్నది. తక్షణమే పైక్రాఫ్ట్‌ను టోర్నీ నుంచి తొలగించాలని పీసీబీ చీఫ్ మోసిన నఖ్వీ తెలిపారు.

ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ అధిపతిగా ప్రస్తుతం నఖ్వీ కొనసాగుతున్నారు. టీమిండియా క్రికెటర్లు వ్యవహరించిన తీరు క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నట్లు పాకిస్థాన్ ఆరోపించింది. పాక్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఇండియా ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ టాస్ సమయంలో కానీ, మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా ఇరు జట్ల ప్లేయర్లు హ్యాండ్‌షేక్ ఇచ్చుకోలేదు. భారత ఆటగాళ్ల వైఖరిని ఖండిస్తూ పాక్ టీమ్ మేనేజర్ నవీద్ చీమా నిరసన వ్యక్తం చేశారు.

## మ్యాచ్ అఫీషియల్స్‌కు కూడా షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు




**దుబాయ్:** ఆసియాకప్‌లో ఆదివారం పాకిస్థాన్‌తో మ్యాచ్ గెలిచిన తర్వాత భారత క్రికెటర్లు ప్రత్యర్థి ప్లేయర్లకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. వాళ్లు కేవలం పాక్ క్రికెటర్లకు మాత్రమే కాదు, ఆ తొందరలో అంపైర్లకు, మ్యాచ్ అఫీషియల్స్‌కు కూడా షేక్ హ్యాండ్ ఇవ్వలేదని తెలుస్తోంది. వాస్తవానికి రెండు జట్ల కెప్టెన్లు టాస్‌కు వెళ్లిన సమయంలో షేక్‌హ్యాండ్ ఇచ్చుకోలేదు. సల్మాన్ ఆఘా, సూర్యకుమార్ యాదవ్ కేవలం టాస్ వేసి వెళ్లిపోయారు. ఇక మ్యాచ్ ముగిశాక కూడా సూర్య కుమార్ పాక్ క్రికెటర్లను పట్టించుకోలేదు.

పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ ఆఘా నేతృత్వంలోని ఆ బృందం.. భారత ఆటగాళ్లకు షేక్‌హ్యాండ్ ఇచ్చేందుకు వచ్చినా.. ఇండియన్ ప్లేయర్లు పట్టించుకోకుండా వెళ్లిపోయారు. భారత ప్లేయర్లు త్వరత్వరగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లడం పట్ల పాకిస్థాన్ నిరసన కూడా వ్యక్త ంచేసింది. ఇండియన్ టీమ్‌కు షేక్‌హ్యాండ్ ఇచ్చేందుకు పాక్ క్రికెటర్లు మైదానంలో కాసేపు వేచి ఉన్నారు. కానీ సూర్య టీమ్ మాత్రం ఆ షేక్‌హ్యాండ్ తీసుకునేందుకు ఎదురుచూడలేదు.

పాక్ ఆటగాళ్లను తప్పించుకునే క్రమంలో.. మ్యాచ్ అఫీషియల్స్‌ను కూడా భారత ప్లేయర్లు పట్టించుకోలేదు. ఓ ఆంగ్ల దినపత్రిక రిపోర్టు ప్రకారం భారత ఆటగాళ్లతో షేక్‌హ్యాండ్ ఇచ్చేందుకు మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ కూడా మైదానంలో వేచి ఉన్నాడు. కానీ తొందరగా వెళ్లే క్రమంలో మ్యాచ్ రిఫరీకి కూడా మనవాళ్లు షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు.

అయితే ఇండియా ఉద్దేశాన్ని మ్యాచ్ రిఫరీ పైక్రాఫ్ట్ ముందుగానే పాకిస్థాన్‌కు విన్నవించినట్లు తెలుస్తోంది. సూర్యకుమార్‌కానీ, ఇతర భారత ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు వెళ్లవద్దు అని పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ ఆఘాకు చెప్పినట్లు మ్యాచ్ రిఫరీ పైక్రాఫ్ట్ తెలిపారు. అయితే టాస్ సమయంలో షేక్ హ్యాండ్ ఉండదని తమకు ముందే తెలుసు అని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఓ ప్రకటనలో చెప్పింది. కానీ భారత నిర్ణయాన్ని క్రీడాస్ఫూర్తికి వ్యతిరేకమన్నారు.

# సిరాజ్‌ను వరించిన ఐసీసీ అవార్డు

ఓవల్ టెస్టులో చిరస్మరణీయ బౌలింగ్..




**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ పర్యటనలో సంచలన బౌలింగ్‌తో మ్యాచ్ విన్నర్‌గా అవతరించిన మహమ్మద్ సిరాజ్ ఐసీసీ అవార్డుకు ఎంపికయ్యాడు. అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో చివరిదైన ఓవల్ టెస్టులో సంచలన బౌలింగ్‌కుగానూ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డు అందుకున్నాడీ స్పీడ్‌స్టర్. ఆగస్టు నెలకుగానూ అతడికి ఈ గౌరవం లభించింది. ఈ అవార్డు కోసం మ్యాట్ హెన్రీ(న్యూజిలాండ్), జైడెన్ సీల్స్ (వెస్టిండీస్) పోటీపడగా.. అత్యధిక ఓట్లతో భారత పేస్ గన్ విజేతగా నిలిచాడు.

'నాకంటే జట్టులోని సహచరులకు, సహాయక సిబ్బందికి ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు చెందుతుంది. వారి నిరంతరం ప్రోత్సాహం, నాపై వాళ్లకున్న నమ్మకమే నన్ను ముందుకు నడిపిస్తోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటింగ్ లైనప్‌లోని ఆటగాళ్లకు వాళ్ల సొంత గడ్డపైనే బౌలింగ్ చేయడం సవాల్‌గా తోచింది. ఒకరకంగా నాలో ఉత్తమ ప్రదర్శన వెలుగులోకి రావడానికి కారణం' అదే అని సిరాజ్ వెల్లడించాడు. బుమ్రా గైర్హాజరీలో

ఇంగ్లండ్ పర్యటనలో ఐదుకు ఐదు మ్యాచ్‌లు ఆడిన సిరాజ్.. ఏకంగా 185.3 ఓవర్లు బౌలింగ్ చేసి అందర్నీ ఆశ్చర్చపరిచాడు. తన ఫిట్‌నెస్‌తో పాటు చెక్కుచెదరని ఏకాగ్రతతో అందరి ప్రశంసలు అందుకున్న మియా భాయ్.. నిర్ణయాత్మక ఓవల్ టెస్టులో నిప్పులు చెరిగాడు. బుమ్రా గైర్హాజరీలో పేస్ దళం బాధ్యతలను భుజాన వేసుకున్న అతడు తొలి ఇన్నింగ్స్‌లో 5, రెండో ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు.. మొత్తంగా 9 వికెట్లు పడగొట్టాడు.

తద్వారా భారత్‌కు చిరస్మరణీయ విజయంలో కీలకపాత్ర పోషించాడీ హైదరాబాదీ పేసర్. దాంతో, శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా 2-2తో సిరీస్ సమం చేసి ఇంగ్లండ్‌కు షాకిచ్చింది. ఐదు టెస్టుల్లో కలిపి 23 వికెట్లు తీసిన సిరాజ్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుచుకున్నాడు.

# శరవేగంగా పెద్ది సినిమా షూటింగ్

## దసరాకు మ్యూజికల్ సింగిల్ విడుదలకు సన్నాహాలు




**టాకీస్:** 'గేమ్ ఛేంజర్' సినిమాతో ఈ ఏడాది పెద్దగా ఆకట్టుకోలేని రామ్‌చరణ్ ఇప్పుడు తన నెక్స్ట్ సినిమాతో మళ్ళీ మాస్‌ను ఉర్రూతలూగించేందుకు రెడీ అవుతున్నారు. ప్రస్తుతం చరణ్ 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తున్నారు. ఇది ఒక విలేజ్ స్పోర్ట్స్ రివెంజ్ డ్రామాగా రూపొందుతోంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతోంది. రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన భారీ సెట్స్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఇక కర్ణాటకలోని మైసూరు ప్రాంతంలో వెయ్యి మందికి పైగా డ్యాన్సర్లతో షూట్ చేశారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో తెరకెక్కిన ఈ పాట సినిమాకే హైలైట్ కానుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రాన్ని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా వచ్చే మార్చి 27న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయాలని టీమ్ ప్లాన్ చేసింది. కాగా, దసరా పండుగ సందర్భంగా 'పెద్ది' నుంచి ఓ మ్యూజికల్ సింగిల్ విడుదల చేయనున్నట్లు– సమాచారం. ఇప్పటికే రామ్‌చరణ్ ఆ పాటను విన్నట్టు–, అది అద్భుతంగా ఉందని మెచ్చుకున్నట్టు సమాచారం. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ– జాన్వీ కపూర్ నటిస్తుండగా, సంగీత దర్శకుడిగా ఏఆర్ రెహమాన్ పనిచేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా రామ్‌చరణ్ క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. కొంతమంది అంతర్జాతీయ క్రికెటర్లు కూడా దానిని రీ–క్రియేట్ చేయడంతో, సినిమా పట్ల ఆసక్తి మరింత పెరిగింది. రామ్‌చరణ్ అభిమానులు 'గేమ్ ఛేంజర్' ఫ్లాప్ తరువాత ఈ సినిమాపైనే ఆశలు పెట్టుకున్నారు. సుకుమార్ శిష్యుడు డైరెక్ట్ చేస్తుండటం, కథలో విలేజ్ బ్యాక్‌డ్రాప్, క్రికెట్, రివెంజ్ అంశాలు ఉండటంతో పాటు–, ఏఆర్ రెహమాన్ సంగీతం మేజర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. దసరా సీజన్‌లో మెగాస్టార్ చిరంజీవి తన కొత్త సినిమా షూటింగ్ ప్రారంభించనున్నట్టు– సమాచారం. బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రం 'వాల్తేరు వీరయ్య' తరువాత వారి రెండో కాంబో కావడం విశేషం. దీంతో దసరాకి తండ్రి, కొడుకులిద్దరూ మెగా ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్ ఇవ్వనున్నట్టు– గాసిప్ ఫిలింనగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది.






# దుల్కర్ మూవీలో పూజాహెగ్డే

## తాజాగా రమ్యకృష్ణ నటిస్తున్నట్లు ప్రకటన

టాకీస్: మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ ఇటీవలే కొత్త తెలుగు సినిమాను ప్రకటించాడని తెలిసిందే. దక్యూ41 వర్కింగ్ -టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమాను టాలీవుడ్ లీడింగ్ బ్యానర్ ఎస్ఎల్‌వీ సినిమాస్ తెరకెక్కిస్తోంది. ఈ చిత్రంలో పొడుగుకాళ్ల సుందరి పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇటీవలే ప్రకటించారు. కాగా మేకర్స్ ఇప్పుడు మరో క్రేజీ అనౌన్స్‌మెంట్ చేశారు. మరో స్టార్ రమ్యకృష్ణ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది. రమ్యకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ విషయాన్ని ప్రకటించారు. బాహుబలి ఫ్రాంచైజీలో శివగామి లాంటి పవర్ ఫుల్ రోల్‌తో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది రమ్యకృష్ణ. ఇంతకీ రమ్యకృష్ణ ఈ ప్రాజెక్టులో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నారన్నది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఈ మూవీతో రవి నేలకుడిటి డైరెక్టర్‌గా పరిచయమవుతున్నాడు. ప్రస్తుతం ఉ41 షూటింగ్ దశలో ఉంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్ ఇటీ-వలే విడుదలైన లోక చాప్టర్ 1 బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. కాగా ఈ బ్యానర్‌లో ప్రస్తుతం నాని నటిస్తోన్న ది ప్యారడైస్ కూడా ఉంది.





# సపోర్ట్ లేకుంటే రాణించడం కష్టమే

## నటి ప్రియాంక చోప్రా మనోగతం

టాకీస్: చిత్రసీమలో బ్యాక్ గ్రౌడం సపోర్టు లేకుండా రాణించడం కష్టమే అని నటి ప్రయియాంక చోప్రా అభిప్రాయ పడ్డారు. 2000 సంవత్సరంలో మిస్ వరల్డ్ కిరీటాన్ని సొంతం చేసుకున్న అనంతరం నటి ప్రియాంక చోప్రా ఇండస్ట్రీక్రి వచ్చి స్టార్‌గా ఎదిగారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను సొంత నిర్మాణసంస్థను ప్రారంభించడానికి గల కారణాన్ని వెల్లడించారు. తరతరాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న వారు స్టార్‌లుగా ఉన్నారు. అలాంటప్పుడు బయట నుంచి వచ్చినవారు పరిశ్రమలో కొనసాగడం అంత సులభం కాదు. కానీ, నేను ఎంతో కష్టపడి ఆఫర్లు అందుకొని సక్సెస్ అయ్యాను. ఏదైనా పట్టుదలతో ప్రయత్నిచడం నా అలవాటు. నేను ఇబ్బందిపడి నట్లు ఎవరూ పడకూడదనే ఉద్దేశంతో.. సినీ నేపథ్యం లేకుండా కొత్తగా ఇండస్ట్రీక్రి వచ్చేవారిని ప్రోత్సహించడానికే నిర్మాణసంస్థను స్థాపించానని ప్రియాంక తెలిపారు. 2015లో తాను పర్పుల్ పెబుల్ పిక్చర్స్‌ను స్థాపించడానికి బాలీవుడ్ పరిస్థితులే కారణమన్నారు. 2000 సంవత్సరం మిస్ వరల్డ్ కిరీటం గెలుచుకున్న తర్వాత ఇండస్ట్రీలో ఆఫర్లు వచ్చాయి. హిందీ, తమిళ సినిమాల్లో నటించడం మొదలుపెట్టా. ఆ తర్వాత రెండేళ్లకు బాలీవుడ్ పరిస్థితులు అర్థమయ్యాయి. సినీనేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చినవారిని ఎంత చులకనగా చూస్తారో తెలుసుకొన్నాను. ప్రియాంక నిర్మాణసంస్థలో 2016లో సంతోశ్ మిశ్రా దర్శకత్వంలో వచ్చిన భోజ్‌పురి మొదటి సినిమాగా విడుదలైంది. ఆ తర్వాత ఆమె నటించిన పలు చిత్రాలు విడుదలై విజయాన్ని అందుకున్నాయి. ఇక ప్రియాంక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ 29లో నటిస్తున్నారు. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా ఇది రూపొందుతోంది.

# పవన్ కల్యాణ్ 'ఓజీ' నుంచి 'గన్స్ అండ్ రోజెస్'.. దద్దరిల్లిపోయే మ్యూజిక్ మస్తీ

- 'ఓజీ' నుంచి 'గన్స్ అండ్ రోజెస్' పాట విడుదల
- విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో ట్రెండింగ్
- ఈ నెల 18న సినిమా థియేట్రికల్ ట్రైలర్ విడుదల
- సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానున్న 'ఓజీ'




**టాకీస్:** పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఓజీ' నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'గన్స్ అండ్ రోజెస్' పాట సోమవారం విడుదలైంది. పాట విడుదలైన క్షణం నుంచే సోషల్ మీడియాలో ప్రభంజనం సృష్టిస్తూ, యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతోంది. పవన్ కల్యాణ్ స్టైల్, తమన్ అందించిన పవర్‌ఫుల్ సంగీతానికి అభిమానులు ఫిదా అవుతున్నారు.

ఇప్పటికే విడుదలైన 'హంగ్రీ చీతా' గ్లింప్స్‌లో చిన్న బిట్‌గా వినిపించి అంచనాలను ఆకాశానికి చేర్చిన ఈ పాట, ఇప్పుడు పూర్తి స్థాయిలో శ్రోతలను ఉర్రూతలూగిస్తోంది. సంగీత దర్శకుడు తమన్ తనదైన బీట్స్‌తో అదరగొట్టగా, హర్ష రాసిన సాహిత్యం పాటకు మరింత బలాన్నిచ్చింది. "ఈ పాటకు అడిక్ట్ అవ్వడం ఖాయం" అని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేసింది.

ఈ పాటతో సినిమాపై అంచనాలు మరింత పెరగ్గా, ప్రమోషన్ల వేగాన్ని పెంచేందుకు మేకర్స్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఈ నెల 18న 'ఓజీ' థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ట్రైలర్‌లో పవన్ కల్యాణ్ సరికొత్త మేనరిజమ్స్, డైలాగ్ డెలివరీ చూడొచ్చని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. సుకుమార్ రెడ్డి దర్శకత్వంలో, ఎమ్. వెంకటేశ్వర రెడ్డి ప్రొడక్షన్‌లో డి. శివప్రసాద్ రెడ్డి బ్యానర్‌పై ఈ చిత్రం తెరకెక్కుతోంది. సెప్టెంబర్ 25న 'ఓజీ' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

# రెండో బిడ్డకి జన్మనిచ్చాక మానసికంగా అనేక సవాళ్లు ఎదుర్కొన్నాను: ఇలియానా



టాకీస్: బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఇలియానా డి క్రూస్ ప్రస్తుతం సినిమాలకంటే తన వ్యక్తిగత జీవితంలో జరుగుతున్న మార్పులతో వార్తల్లో నిలుస్తున్నారు. ఇటీవలే ఆమె తన భర్త మైఖేల్ డోలన్‌తో కలిసి రెండో బిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ముందు కోవా ఫీనిక్స్ డోలన్‌కి జన్మనిచ్చిన ఇలియానా, ఆ తర్వాత 'కీను రాఫే డోలన్' కు జన్మనిచ్చారు. అయితే తన రెండవ గర్భధారణ, ప్రసవ అనుభవాలను ఇలియానా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. మొదటి బిడ్డను కన్నప్పుడు అన్ని కూడా అంగీకరించే ప్రయత్నం చేశాను. ఒంటరి మహిళ నుండి అకస్మాత్తుగా మారినట్టు అనిపించింది. ఆ తర్వాత బిడ్డ ఆరోగ్యం ఆలనాపాలనపై దృష్టి పెట్టాను. కానీ రెండో బిడ్డ పుట్టేప్పటికి మానసిక స్థితి పూర్తిగా మారిపోయింది. గందరగోళంలో పడ్డాను. దాంతో కష్టంగా అనిపించిందని ఇలియానా పేర్కొంది. స్నేహితులు దూరంగా ఉండటం వల్ల ఎలాంటి మద్దతు లేకుండా పోయింది. ఏకాంతంలో ఉ ఒడడం ఓ సవాల్ అయ్యింది అని ఇలియానా పేర్కొంది. ఇలియానా ప్రస్తుతం విదేశాల్లో నివాసం ఉంటుంది. అక్కడ భర్తతో కలిసి పిల్లల పెంపకంపై దృష్టి సారిస్తున్నప్పటికీ, ముంబయిని తాను చాలా మిస్ అవుతున్నానని వెల్లడించారు. అక్కడ ఉన్న స్నేహితుల సపోర్ట్, మానసిక స్థైర్యం కోసం పొందిన సహాయాన్ని ఇప్పటికీ మర్చిపోలేదని పేర్కొన్నారు. వృత్తిపరంగా చూస్తే, ఇలియానా చివరిసారి 2024లో విడుదలైన హిందీ చిత్రం 'దో ఔర్ దో ప్యార్' లో కనిపించారు. ఈ చిత్రంలో విద్యా బాలన్, ప్రతీక్ గాంధీ, సెంధిల్ రామమూర్తి కీలక పాత్రల్లో నటించారు. అయితే ఆ సినిమా తర్వాత ఇలియానా ఇంకా ఏ సినిమాకు సైన్ చేయలేదు. ప్రస్తుతం పిల్లల పెంపకమే తన ప్రధాన బాధ్యతగా చెబుతుంది "పిల్లలు కొంచెం పెద్దవాళ్లయ్యాకే కెరీర్‌పై మళ్లీ దృష్టి పెడతాను అని ఇలియానా పేర్కొంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.